## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 257 | గురువారం, ఏప్రిల్ 17, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


### కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతకు

# అనుమతులు తీసుకున్నారా? లేదా?



- ఒకవేళ తీసుకోకుంటే అక్కడే తాత్కాలిక జైలుకట్టి అధికారులను 6 నెలలు జైలుకు పంపుతాం
- ఈ కేసు విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
- 1996 నాటి తమ తీర్పునకు భిన్నంగా ప్రవర్తించిన అధికారులంతా బాధ్యులవుతారని హెచ్చరిక
- సీఎస్‌ను తీవ్ర చర్యల నుంచి కాపాడాలనుకుంటే పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని ఆదేశం
- ఫేక్ వీడియోలు సర్క్యులేట్ చేశారన్న ప్రభుత్వ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం
- వందలకొద్దీ బుల్డోజర్ల వల్ల జంతువులు భయభ్రాంతులకు గురయ్యాయని వెల్లడి
- పరుగులు తీసిన వాటిని కుక్కలు కరిచిన వీడియోలు చూసి చలించిపోయామని వ్యాఖ్య
- భూములపై యథాతథ స్థితి కొనసాగింపు.. తదుపరి విచారణ మే 15కు వాయిదా

న్యూఢిల్లీ: 'అభివృద్ధి పేరుతో మూడు రోజుల్లోనే వందల బుల్డోజర్లను ఉపయోగించి 100 ఎకరాల్లో చెట్లను తొలగించారు. చెట్ల నరికివేతను ఏ రకంగానూ సమర్థించుకోవాలని చూడొద్దు. చెట్ల నరికివేతకు అసలు అనుమతులు తీసుకున్నారా లేదా? ఈ ప్రశ్నకు మాకు సూటిగా సమాధానం చెప్పండి. ఒకవేళ అనుమతులు తీసుకోకపోయి ఉంటే మాత్రం అందుకు బాధ్యులైన అధికారులందరినీ జైలుకు పంపుతాం. వారి కోసం అదే ప్రాంతంలో తాత్కాలిక జైలు నిర్మించి మరీ ఊచలు లెక్కబెట్టిస్తాం'అంటూ కంచ గచ్చిబౌలి భూముల కేసులో రాష్ట్ర ప్రభుత్వంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ జార్జ్ అగస్టిన్ మసీలతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో 1996లో తామిచ్చిన తీర్పునకు విరుద్ధంగా ప్రవర్తించిన అధికారులే బాధ్యులవుతారనే విషయాన్ని మర్చిపోవద్దని హెచ్చరించింది. వంద ఎకరాల్లో అటవీ సంరక్షణ కోసం చట్టప్రకారం తీసుకున్న చర్యలేమిటో చెప్పాలని ఆదేశించింది. తాము చేపట్టబోయే తీవ్ర చర్యల నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, ఇతర కార్యదర్శులను కాపాడాలనుకుంటే 100 ఎకరాల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని తేల్చిచెప్పింది. పునరుద్ధరణకు సంబంధించిన ప్రణాళికతోనే మా ముందుకు రావాలని స్పష్టం చేసింది. కంచ గచ్చిబౌలి వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. సుమారు అరగంటపాటు సాగిన వాదనల అనంతరం కేసు విచారణను మే 15కు వాయిదా వేసింది. అప్పటివరకు స్టేటస్ కో కొనసాగుతుందని తెలిపింది. చెట్ల తొలగింపుపై తమ ఆదేశాలతో క్షేత్రస్థాయిలో పర్యటించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సీఈసీ) సమర్పించిన నివేదికపై తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసేందుకు 4 వారాల గడువు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ, మేనక గురుస్వామి, 'బీ ద ఛేంజ్ వెల్ఫేర్ సొసైటీ'పిటిషన్ తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడు, పి.మోహిత్‌రావు, మరో పిటిషన్

(మిగతా 2వ పేజీలో)



### 16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై

# సీఎం చంద్రబాబు ప్రజంటేషన్

- రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన
- రాష్ట్ర పురోగతిపై ఫొటో ఎగ్జిబిషన్
- ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రానికి వచ్చిన 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు నాయుడు వివిధ అంశాలపై వీడియో ప్రజంటేషన్ ఇచ్చారు. వీటిలో ఏపీ ఏపీ వృద్ధికి అనుకూలతలు, స్వర్ణాంధ్ర-2047 విజన్, వినూత్న కార్యక్రమం పీ4 వంటి తదితర అంశాలు ఉన్నాయి.

**ఏపీ వృద్ధికి అనుకూలతలు..**

అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ-చెన్నయ్, చెన్నై-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచే అవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్, ఐఓటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలు అమరావతికి చేరువలో

(మిగతా 2వ పేజీలో)




# రూ.29 వేల కోట్ల 'గ్రీన్' పెట్టుబడులు

- 'ఎకోరెన్' ఆధ్వర్యంలో 5,579 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు,
- జీపీఎస్ఆర్ ఆర్య ఆధ్వర్యంలో 15 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల స్థాపన
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో
- ఆయా కంపెనీలతో రెడ్కో 4 ఎంఓయూలు

హైదరాబాద్: రాష్ట్రంలో రూ.29,000 కోట్ల భారీ పెట్టుబడులతో 5,579 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతోపాటు 15 కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టుల స్థాపనకు ముందుకొచ్చిన రెండు ప్రైవేటు వ్యాపార సంస్థలతో రాష్ట్ర పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (రెడ్కో) పరస్పర అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసుకుంది. తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్‌లో బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో రెడ్కో ఈ మేరకు మొత్తం నాలుగు ఎంఓయూలు కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టుల స్థాపనతో రాష్ట్రంలో 19,200 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఎకోరెన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.27,000 కోట్ల పెట్టుబడులతో మొత్తం 5,579 మెగావాట్ల సామర్థ్యంతో మూడు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు మూడు ఎంఓయూలు కుదుర్చుకుంది. సంగారెడ్డి, నారాయణపేట జిల్లాల్లోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం 3,279 మెగావాట్ల పవన- సౌర హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టులను

(మిగతా 2వ పేజీలో)



# స్మితా సబర్వాల్‌కు నోటీసులు



# వక్ఫ్ పిటిషన్లపై విచారణ.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



# కేసు క్లియరెన్స్ రేట్.. 100%

- తెలంగాణలోని న్యాయస్థానాల ఘనత
- న్యాయవ్యవస్థ పనితీరులో రెండోస్థానం
- మహిళా జడ్జీల్లో రాష్ట్రమే నంబర్ వన్
- ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025లో వెల్లడి

నూటికి నూరు శాతం కేసులను పరిష్కరిస్తూ న్యాయవ్యవస్థ పనితీరులో తెలంగాణ ద్వితీయస్థానం సాధించింది. గతంలో 5 స్థానంలో ఉండగా ఆ స్థానాన్ని మెరుగుపర్చుకుంది. వరు సగా మూడేళ్లుగా 100% కేసు క్లియరెన్స్ రేట్‌ను సాధిస్తోంది. ఈ వివరాలను ఇండియన్ జస్టిస్ రిపోర్ట్%-% 2025 తాజా నివేదికలో వెల్లడించింది. 2025 జన వరి నాటికి దేశంలో పెండింగ్ కేసుల సంఖ్య 5.1 కోట్లు దాటిందని.. జడ్జీల నియామకంలో జాప్యం, జనాభాకు సరిపడా న్యాయమూర్తులు లేకపోవడమే దీనికి ప్రధాన కారణాలని అభిప్రాయపడింది. ఆన్‌లైన్ విచారణతో.. కరోనాతో వచ్చిన వర్చువల్ విచార ణలు.. ఆ తర్వాత వచ్చిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల కారణంగా కేసుల విచారణ వేగం పుంజుకుంది. ఏటా నమోదవుతున్న కేసుల సంఖ్య ను మించి పిటిషన్లు పరిష్కరిస్తూ ముందుకెళ్తోంది. దీంతో హైకోర్టుతో పాటు సబార్డినేట్ కోర్టుల్లో కేసుల పరిష్కార రేటు మెరుగుపడింది.

**అధ్యయనం జరిగిందిలా...**

కామన్వెల్త్ హ్యూమన్ రైట్స్ ఇనీషియేటివ్, విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ, టీఎస్-ప్రయాస్, హౌ ఇండియా లీవ్స్,

(మిగతా 2వ పేజీలో)

## కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతకు

# అనుమతులు తీసుకున్నారా? లేదా?

తరపున ఎస్.నిరంజన్‌రెడ్డి, కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

**అభివృద్ధి చేసేందుకే..**

అంతకుముందు అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు ప్రారంభిస్తూ అన్ని అనుమతులతోనే ఆ భూముల్లో చెట్లను (పొదలు) తొలగించామన్నారు. చెట్ల నరికివేతకు అనుమతులు తీసుకున్నారా అని ఈ సందర్భంగా ధర్మాసనం ఎదురు ప్రశ్నించింది. తెలంగాణలో వాటర్ అండ్ ట్రీ (వాల్టా) యాక్ట్ ఉందంటూ అమికస్ క్యూరీ పరమేశ్వర్ జోక్యం చేసుకొని ధర్మాసనానికి వివరించగా ఈ చట్టం కింద అనుమతులు తీసుకోకుంటే అందరిపై చర్యలు తీసుకుంటామని ధర్మాసనం బదులిచ్చింది. ఆ భూములను రూ. 10 వేల కోట్లకు తనఖాపెట్టి ప్రభుత్వం అప్పు తెచ్చుకుందని అమికస్ క్యూరీ పేర్కొనగా ఆయన వ్యాఖ్యలను ధర్మాసనం తోసిపుచ్చింది. 'ఆ భూములను మార్టిగేజ్ చేశారా లేదా అమ్ముకున్నారా అనేది మాకు అనవసరం. అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? లేదా అనేది మాత్రమే మాకు సూటిగా జవాబు చెప్పండి'అంటూ సింఘ్వీని ప్రశ్నించింది. ఆ ప్రాంతంలో కొన్ని షెడ్యూల్డ్ జంతువులు ఉన్నాయని.. అక్కడ పనులు జరిగేటప్పుడు ప్రభుత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోలేదని 'బీ ద ఛేంజ్ వెల్ఫేర్ సొసైటీ 'తరుపు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడు, మోహిత్‌రావులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇప్పటికీ ఆ ప్రాంతంలో జేసీబీలు ఉన్నాయని చెప్పారు. హెచ్‌సీయూకు 25 వేల ఎకరాల భూమి ఉందని.. అందులో 400 ఎకరాల భూవివాదం 2004 నుంచి కొనసాగుతోందని సింఘ్వీ ధర్మాసనానికి వివరించారు. దీనికి సంబంధించి కోర్టు తీర్పులు, 20 ఏళ్లలో ఆ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి ఎంతో జరిగిందన్నారు. ఈ స్థలంలో ప్రభుత్వ నిర్ణయంతో ఎంతో మందికి జీవనోపాధి, ఉద్యోగాలు కల్పించబోతున్నట్లు చెప్పారు. సీఎస్ ఒక మహిళ అని, ఆమె నెల రోజుల్లో రిటైరవనున్నారని సింఘ్వీ ధర్మాసనానికి వివరించారు.

**జేసీబీలు వచ్చిన విషయం సీఎస్‌కు తెలియదా?**

ఈ సందర్భంగా ధర్మాసనం మళ్లీ స్పందిస్తూ 'మేం పదేపదే చెట్ల నరికివేతకు అనుమతులు తీసుకున్నారా లేదా అని అడుగుతున్నాం. ఈ ప్రశ్నకు మాకు సూటిగా మీ సమాధానం కావాలి'అంటూ వ్యాఖ్యానించింది. 'సీఎస్ నెల రోజుల్లో రిటైరవుతున్నారంటే ఎలా సింఘ్వీజీ? ఆ ప్రాంతంలో జేసీబీలు వచ్చిన విషయం సీఎస్‌కు తెలియదా? రాష్ట్రంలో జరుగుతున్న విషయాలకు సీఎస్ బాధ్యత వహించాలి కదా?'అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. 'అడవి అనే పదానికి నిర్వచనం ఇస్తూ 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా చెట్ల నరికివేత జరిగి ఉంటే మాత్రం మేం ఊపేక్షించం. చెట్ల నరికివేతకు అనుమతులు తీసుకోవాలనే విషయం కూడా ప్రభుత్వానికి తెలియదా? అంటూ ధర్మాసనం నిలదీసింది.

**మహానగరాల్లో అటవీభూముల్లో కాపాడుకోకపోతే ఎలా?**

'చార్‌ధామ్ యాత్ర కోసం రోడ్డు నిర్మాణానికి చెట్లు తొలగిస్తామంటేనే మేం అనుమతించలేదు. మహారాష్ట్రలో సచివాలయ నిర్మాణం కోసం పర్యావరణానికి నష్టం కలిగించిన కేసు రెండు దశబ్దాలుగా సుప్రీంకోర్టులోనే పెండింగ్‌లో ఉందనే విషయాన్ని మర్చిపోవద్దు. ముంబై, చెన్నై, హైదరాబాద్ లాంటి మహానగరాల్లోని అటవీ భూముల్ని కూడా కాపాడుకోలేకపోతే ఎలా? అంటూ ప్రశ్నలు సంధించింది. మంత్రులు ఏది చెబితే అధికారులు అది చేసేస్తున్నారంటూ అమికస్ క్యూరీ పరమేశ్వర్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లగా 'పర్యావరణానికి వ్యతిరేకంగా పనిచేసిన వాళ్లను జైళ్లకు పంపించాల్సి వస్తుంది జాగ్రత్త. చెట్లను కొట్టేసిన దగ్గరే తాత్కాలిక జైలు నిర్మిస్తాం. సంబంధిత అధికారులను అదే జైలులో 6 నెలలపాటు ఊచలు లెక్కబెట్టిస్తాం'అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారు? చెట్లు కొట్టేసిన ప్రాంతంలో పర్యావరణ పునరుద్ధరణ కోసం తీసుకున్న చర్యలేంటి? ఆ భూముల్లో వన్యప్రాణుల్ని ఎలా రక్షిస్తారు? అక్కడి నష్టాన్ని ఎలా పూడుస్తారు?'అంటూ సింఘ్వీపై ధర్మాసనం ప్రశ్నలవర్షం కురిపించింది.

**విధ్వంసం చేస్తే ప్రేక్షక పాత్ర పోషించాలా?**

ఆ ప్రాంతంలో ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు సిద్ధపడిందని.. ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్నందునే ఆ ప్రాంతమంతా దట్టమైన పొదలతో అడవిలా తయారైందని సింఘ్వీ వాదించారు. ఆ ప్రాంతాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేసి ఎందరో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించనుందని ధర్మాసనానికి చెప్పారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ 'అభివృద్ధి, ఉద్యోగాల కల్పన పేరుతో మీరు పర్యావరణాన్ని విధ్వంసం చేస్తుంటే మేం ప్రేక్షకపాత్ర పోషించాలా?. మీకు మీరే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఏమిటి? మూడు రోజుల్లో 100 ఎకరాలు ధ్వంసం చేశారంటే ఎన్ని బుల్డోజర్లు అక్కడ ఉన్నట్లు? మీరు సృష్టించిన రణరంగానికి అక్కడి జంతువులు ప్రాణభయంతో పరుగులు తీయగా వాటిని కుక్కలు కరిచాయి. ఆ వీడియోలను చూసి చలించిపోయాం'అని పేర్కొంది. అయితే ఆ భూముల్లో జంతువులు లేవని.. కావాలనే కొందరు నకిలీ వీడియోలు సర్క్యులేట్ చేశారని సింఘ్వీ బుదులివ్వగా ధర్మాసనం ఆక్షేపించింది. అక్కడ జంతువులు పరుగులు తీసిన వీడియోలను తాము చూసి చలించిపోయమని తెలిపింది. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని సింఘ్వీ ధర్మాసనానికి బదులిచ్చారు. దీనిపై తదుపరి విచారణను ధర్మాసనం మే 15కు వాయిదా వేసింది.

## 16వ ఆర్థిక సంఘానికి

# రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై సీఎం చంద్రబాబు ప్రజంటేషన్

ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారతదేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది.

**స్వర్ణాంధ్ర-2047 విజన్..**

భారతదేశాన్ని 2047 కల్లా వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు విజన్ రూపొందించుకున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి కనీస అవసరాలు తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కుళాయి కనెక్షన్, వంటగ్యాస్, సమృద్ధిగా విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, విద్యుత్ ఆదా చేసే వీధి లైట్లు, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలు బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం.

**వినూత్న కార్యక్రమం పీ4..**

జీరో పావర్టీ లక్ష్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను అత్యున్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది సంపన్నులు ఆదుకునే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో అసమానతలు తొలిగేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. జనాభా వృద్ధిపైనా దృష్టి సారించాం.

**స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలు..**

ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ అవతరించేలా కృషి చేస్తున్నాం. అలాగే తలసరి ఆదాయం 42,000 వేల డాలర్లకు చేరడంతో పాటు ఎగుమతులు 450 బిలియన్ డాలర్లు, సగటు జీవిత కాలం 85 ఏళ్లు, అక్షరాస్యత 100 శాతం సాధించడం, నిరుద్యోగ రేటు 2 శాతానికి మించకుండా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం.

**రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం..**

ప్రస్తుతం జీఎస్డీపీ రూ. 18.25 లక్షల కోట్లు ఉండగా... 2028-29 నాటికి రూ. 29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 2029 కల్లా రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది.

**2014-15 నాటికి వివిధ రంగాల వాటా..**

2014లో రాష్ట్ర విభజనతో ఆదాయ వనరులు అన్నీ తెలంగాణకు వెళ్లాయి. కేవలం ప్రాథమికరంగంపైన మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఆధారపడాల్సి వచ్చింది. 2014లో ఏపీకి 31 శాతం ఆదాయం ప్రధానంగా వ్యవసాయ రంగం నుంచి వస్తే, తెలగాణ రాష్ట్రానికి 16 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. అలాగే పరిశ్రమల రంగం నుంచి ఏపీకి 25 శాతం, తెలంగాణకు 22 శాతం, సేవల రంగం నుంచి ఏపీకి 44 శాతం, తెలంగాణ 61 శాతం వాటా ఉంది.

**2023-24 నాటికి వివిధ రంగాల వాటా..**

2023-24 నాటికి ఏపీ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా 34 శాతం ఉంటే, భారతదేశానికి 20 శాతం, తెలంగాణకు 15 శాతం ఉంది. ఏపీలో పరిశ్రమల రంగం వాటా 24 శాతం ఉంటే, భారతదేశంలో 26 శాతం, తెలంగాణలో 18 శాతం ఉంది. ఏపీలో సేవలరంగం వాటా 42 శాతం ఉంటే, భారతదేశంలో 54 శాతం, తెలంగాణలో 67 శాతం ఉంది.

**ప్రధాన ఆదాయ వనరు లేదు..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైదరాబాద్ ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ ఆదాయం ఏపీ కోల్పోయింది. దీంతో తెలంగాణకు ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. ఇది తెలంగాణ వృద్ధికి, తలసరి ఆదాయం పెరుగుదలకు, ఏపీ వెనకబాటు తనానికి కారణమైంది.

**జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయం తక్కువ..**

దేశంలోని ముఖ్యమైన రాష్ట్రాలతో పోల్చుకుంటే జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయ వనరుల శాతం ఏపీలో తక్కువగా ఉంది. ఏపీలో 6.48 శాతం ఉంటే, తెలంగాణలో 9.51 శాతం, కేరళలో 8.49 % మహారాష్ట్రలో 7.93%గా ఉంది. విభజనతో జాతీయ సంస్థలు, విద్య-వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

**తలసరి ఆదాయంలోనూ తలకిందులు..**

రాష్ట్రం విడిపోయే నాటికి 2014-15లో ఏపీ తలసరి ఆదాయం రూ. 93,903 ఉంటే,



తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉండేది. మొదటి ఐదేళ్ల మా పాలనలో ఏపీలో తలసరి ఆదాయం 13.21 శాతం పెరిగి 2019కి రూ. 1,54,031కు చేరుకుంది. అదే కాలానికి తెలంగాణలో 13.37 శాతం పెరిగి రూ. 2,09,848 అయింది. 2019-24 మధ్య ఏపీలో తలసరి ఆదాయ వృద్ధి 9.18 శాతానికి పడిపోయింది. తెలంగాణలో మాత్రం 11.45 శాతం నమోదైంది. దీంతో 2023-24లో ఏపీ తలసరి ఆదాయం రూ. 2,37,951, తెలంగాణ తలసరి ఆదాయం రూ. 3,56,56 నమోదైంది. ఇలా రాష్ట్ర విభజన, గత ప్రభుత్వ విధ్వంసం కారణంగా తలసరి ఆదాయంలో తెలంగాణకు, ఏపీకి వ్యత్యాసం భారీగా పెరిగిపోయింది. దక్షిణ భారత రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయమే అత్యంత తక్కువ.

**2019-24లో గాడితప్పిన వ్యవస్థ..**

గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం, ఆదాయ వృద్ధిపై దృష్టి పెట్టకపోవడం రాష్ట్రానికి భారీగా నష్టం కలిగించింది. రెవెన్యూ వ్యయంపై ఎలాంటి నియంత్రణ లేదు. 2024లో అధికారం చేపట్టేనాటికి మొత్తం రుణాలు రూ.9.74 లక్షల కోట్లకు ఉంది. దీనికి తోడు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన బకాయిలు రూ.1.35 లక్షల కోట్లు ఉన్నాయి. మూలధన వ్యయం కూడా 2014-19లో 2.01 శాతం నుంచి 2019-24కి 1.38 శాతానికి తగ్గింది.

**ఈ 9 నెలల్లో గాడిలో పెట్టాం..**

2024లో అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం మిగిల్చిన రూ. 24,811 కోట్ల బకాయిలు చెల్లించాల్సి వచ్చింది. కేంద్ర ప్రాయోజిక పథకాలకు సంబంధించిన బకాయిలు రూ. 13,085 కోట్లు తీర్చాం. మూలధన వ్యయానికి సంబంధించి రూ. 13,314 కోట్లు చెల్లించాం. స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు రూ. 3,339 కోట్లు ఖర్చు చేశాం. అమరావతి, పోలవరం, ఇండస్ట్రియల్ హబ్, పోర్టుల నిర్మాణం కోసం నిధులు భారీగా ఖర్చు పెడుతున్నాం.

**19 కొత్త పాలసీలు తీసుకువచ్చాం..**

రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు ప్రవేశపెట్టాం. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ఎంఈ, మేరిటైమ్, క్లీన్ ఎనర్జీ, టూరిజం, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీల ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాం.

**స్వర్ణాంధ్ర సాకారానికి వృద్ధి రేటే ఆధారం..**

స్వర్ణాంధ్ర విజన్ -2047 సాకారం కావాలంటే వృద్ధి రేటు 15 శాతం ఉంటేనే సాధ్యమవుతుంది. 15 శాతం తగ్గకుండా వృద్ధి నమోదు చేయగలిగితే జీఎస్డీపీ రూ. 347 లక్షల కోట్లకు చేరుతుంది. తలసరి ఆదాయం రూ. 58,14,916కు పెరుగుతుంది. అదే 12.50 శాతం వృద్ధి నమోదైతే జీఎస్డీపీ రూ. 214 లక్షల కోట్లు, తలసరి ఆదాయం రూ. 35,85,473 అవుతుంది.

**గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు..**

రాష్ట్రాల్లో గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు కేటాయించేటప్పుడు 70 శాతం వెయిటేజీ జనాభాకు, 20 శాతం వెయిటేజీ వ్యవసాయం, అనుబంధ రంగాలకు 10 శాతం వెయిటేజీ ప్రాంతానికి ఇవ్వాలని ప్రతిపాదన. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు రూ.69,897 కోట్ల నిధులు అవసరం కాగా, రూ.7,381 కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో రూ.62,516 కోట్ల నిధులు కావాల్సి ఉంది.

**పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు..**

పట్టణ, స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థల కోసం రూ. 19,871 కోట్ల గ్రాంట్లు అవసరం అవుతుంది. అలాగే 2026-2031 మధ్య కాలానికి ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు రూ. 16,181 కోట్లు కావాల్సి ఉంది.

## వక్ఫ్ పిటిషన్లపై విచారణ..
## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా తీవ్ర వివాదాస్పదమైన వక్ఫ్(సవరణ) చట్టం,2025ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణ తొలిరోజే సర్వోన్నత న్యాయస్థానం పిటిషనర్లకు కాస్తంత ఊరట కల్గించేలా వ్యాఖ్యానించింది. సుదీర్ఘకాలంగా ముస్లిం మత, దాతృత్వ కార్యక్రమాలతో సంబంధముండి వక్ఫ్ ఆధీనంలో ఉన్న ఆస్తులను(వక్ఫ్ బై యూజర్) ఇకమీదటా వక్ఫ్ ఆస్తులుగానే పరిగణించాలని భావిస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రధా న న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమా ర్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల త్రిసభ్య ధర్మాసనం అభిప్రాయపడింది. ఆ మేరకు ఉత్తర్వులు ఇవ్వాలని యోచిస్తున్నట్లు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ఆ దిశగా ఉత్తర్వులు, ఆదేశాలు ఇవ్వడానికంటే ముందు ఈ పిటిషన్లపై పూర్తిగా విచారణ చేపట్టాలని ప్రభుత్వం కోరింది. " ఆస్తులు ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా వక్ఫ్ ఆధీనంలో ఉన్నాయా? రిజిస్టర్ డాక్యుమెంట్లతో వక్ఫ్ కు దఖలుపడ్డాయా? అనేది తేలకుండానే 'వక్ఫ్ బై యూజర్' అనే నిబంధనను తొలగించలేం. ఎక్స్%-%అఫీషియో సభ్యులు మినహా వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లలో అందరూ ముస్లింలే సభ్యులుగా ఉండాలి" అని ధర్మాసనం స్పష్టంచేసింది. వక్ఫ్(సవరణ)చట్టం చట్టబద్ధతను సవాల్‌చేస్తూ దాఖలైన డజన్లకొద్దీ పిటిషన్లను బుధవారం విచారించడం మొదలెట్టాక తొలుత వీటిని హైకోర్టుకు బదలాయించాలని సుప్రీంకోర్టు భావించింది. అయితే ఈ ఆలోచనపై పిటిషన్ల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, కపిల్ సిబల్, హుజేఫా అహ్మదీ, వైఎస్సార్‌సీపీ తరఫున వాదించిన ఎస్.నిరంజన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా తీవ్ర ప్రభావంచూపగల ఈ కేసులను సుప్రీంకోర్టులోనే విచారించాలని కపిల్ సిబల్ గట్టిగా వాదించారు. తర్వాత కోర్టు కేసును గురువారం మధ్యాహ్నానికి వాయిదావేసింది.

**ఆనాటి ఆస్తులకు పత్రాలుంటాయా?**

వక్ఫ్ ఆస్తిగా నమోదుచేయాలంటే వాటి డాక్యుమెంట్లు కచ్చితంగా సమర్పించాలంటూ చట్టంలోని సెక్షన్ 2ఏలో పేర్కొనడంపై సీజేఐ జస్టిస్ ఖన్నా అభ్యంతరం వ్యక్తంచేశారు. " ఢిల్లీలోని జామా మసీదునే ఉదాహరణగా తీసుకుందాం. వందల ఏళ్లుగా వాళ్ల ఆధీనంలో ఉన్న ఇలాంటి పాత ఆస్తులకు రిజిస్టర్ చేయాలంటే ఇప్పుడు డాక్యుమెంట్లు తీసుకురమ్మంటే ఎలా?. అలాంటి ఆస్తులకు డాక్యుమెంట్లు వాళ్ల దగ్గర ఉంటాయా? " అని సీజేఐ.. కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ప్రశ్నించారు. గతాన్ని మీరు మార్చలేరు అని కేంద్రానుద్దేశించి వ్యాఖ్యానించారు. " వక్ఫ్ ఆస్తుల్లో కొన్ని దుర్వినియోగం అయిన మాట వాస్తవమే. అంతమాత్రాన దాన్ని సాకుగా చూపి 'వక్ఫ్ బై యూజ్' నిబంధనను తొలగిస్తామంటే కొత్త సమస్యలొస్తాయి. వక్ఫ్ బై యూజర్‌ను కోర్టులు గతంలోనే ధృవీకరించాయి. కోర్టు తీర్పులు, ఉత్తర్వులు, నిర్ణయాలను ప్రభుత్వాలు నిర్ణయించకూడదు. మీరు కేవలం ప్రాతిపదికను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి" అని కేంద్రాన్ని ఉద్దేశించి ధర్మాసనం వ్యాఖ్యానించింది. వక్ఫ్ చట్టం తమకొద్దని చాలా మంది ముస్లింలు చెబుతున్నారని తుషార్ మెహతా చెప్పగా కోర్టు కలుగజేసుకుని " అయితే మీరు హిందూ దాతృత్వ ట్రస్టుల్లోనూ ముస్లింలను సభ్యులుగా చేరుస్తామని చెప్పదల్చుకున్నారా?" అని సూటి ప్రశ్న వేసింది. " వక్ఫ్ చట్టంపై ఇప్పటికే సంయుక్త పార్లమెంటరీ కమిటీ 38 సార్లు సమావేశమైంది. ఏకంగా 98.2 లక్షల మెమోరండంలను కమిటీ పరిశీలించింది. తర్వాతే పార్లమెంట్ ఉభయసభల్లో బిల్లు ఆమోదం పొందింది" అని మెహతా చెప్పుకొచ్చారు. దీంతో సీజేఐ స్పందించారు. " ఇక్కడ రెండు విషయాలు తేలాలి. ఈ కేసులన్నింటినీ హైకోర్టుకు బదలాయించాలా? లేదంటే అసలు మీరు సుప్రీంకోర్టు ద్వారా ఏం ఆశిస్తున్నారు? ఏం వాదించాలనుకుంటున్నారు? అంటూ కేంద్రంతోపాటు పిటిషనర్లకు నోటీసులు ఇచ్చారు. వాటికి సమాధానం చెప్పాలని ఆదేశించారు. " చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం ఆందోళనకరం. ఓవైపు ఈ అంశం కోర్టుల పరిధిలో పరిశీలనలో ఉండగా మరోవైపు ఆందోళనలు,హింస చెలరేగడం తీవ్ర ఆందోళన కల్గిస్తోంది" అని అన్నారు. వెంటనే తుషార్ మెహతా కలుగజేసుకుని "ఇలా ఆందోళనలు చేయడం ద్వారా వ్యవస్థపై వాళ్లు తీవ్రమైన ఒత్తిడిని తేద్దామని చూస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. " ఎవరు ఎవరిపై ఒత్తిడి తెస్తున్నారు? మాకైతే అర్థంకావట్లేదు" అని సిబల్ బదులిచ్చారు. " సానుకూల అంశాలపైనా చర్చిద్దాం" అని సీజేఐ వ్యాఖ్యానించారు. పిటిషనర్ల తరఫున కపిల్ సిబల్ వాదించారు. " నేను ముస్లింనా కాదా అనే విషయాన్ని ఏ రకంగా కేంద్రం నిర్ధారిస్తుంది?. ఇతను వక్ఫ్‌కు ఆస్తిని, ఇతరత్రాలను దానంగా ఇవ్వడానికి అర్హుడు అని కేంద్రం ఎలా నిర్ధారించుకుంటుంది?. గత ఐదేళ్లుగా ఇస్లాంను ఆచరిస్తున్న వాళ్లే దానం ఇవ్వాలని చెప్పే హక్కు కేంద్రానికి ఎక్కడిది?" అని కోర్టులో సిబల్ వాదించారు. దశాబ్దాలుగా ఆచరణలో ఉన్న 'వక్ఫ్ బై యూజర్'ను ఏకపక్షంగా తొలగించకూడదని లాయర్ హుజేఫా అహ్మదీ కోరారు.

## రూ.29 వేల కోట్ల 'గ్రీన్' పెట్టుబడులు

ఈ సంస్థ ఏర్పాటు చేయనుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 7 ప్రాంతాల్లో మొత్తం 1,650 మెగావాట్ల సామర్థ్యంతో ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును స్థాపించనుంది. జోగుళాంబ గద్వాల జిల్లాలో 650 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేయనుంది. ఈ మూడు ప్రాజెక్టుల ఏర్పాటుతో 16,200 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలతో పాటు రాష్ట్రానికి జీఎస్టీ రూపంలో రూ.1600 కోట్ల ఆదాయం రానుంది. జీఎస్‌పీఆర్ ఆర్య సంస్థ రూ.2000 కోట్ల పెట్టుబడులతో 15 జిల్లాల్లో 15 కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి ఎంఓయూ చేసుకోగా, 3,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. వరి గడ్డి నుంచి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేయనుండగా, ఒక్కో ప్రాజెక్టు 15 టన్స్ పర్‌డే(టీపీడీ)ల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉండనున్నాయి. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీకి ఆకర్షితులై జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, రెడ్కో వీసీ, ఎండీ వి.అనీల, ఎకోరెన్ కంపెనీ ఎండీ ప్రసాద్, జీపీఎస్‌ఆర్ ఆర్య కంపెనీ ఎండీ దీపక్ అగర్వాల్ పాల్గొన్నారు.

## స్మితా సబర్వాల్‌కు నోటీసులు

గచ్చిబౌలి: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో చేసిన రీట్వీట్‌కు సమాధానం ఇవ్వాలని రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్‌కు గచ్చిబౌలి పోలీసులు నోటీసులు జారీచేశారు. కంచ గచ్చిబౌలి సర్వే నంబర్ 25లో టీజీఐఐసీ చేపట్టిన చదును పనులపై అనేక మంది సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు ప్రచారం చేశారని ఇప్పటికే పలువురిపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో వరుసగా ఉన్న జేసీబీల ఎదురుగా నిలబడి ఉన్న జింకలు, నెమళ్లు ఉన్న ఫొటోను ఆమె రీట్వీట్ చేశారు. మార్చి 31న చేసిన ఈ రీట్వీట్‌పై స్మితా సబర్వాల్‌కు ఏప్రిల్ 12న గచ్చిబౌలి పోలీసులు బీఎన్ఎస్ఎస్ 179 సెక్షన్ కింద నోటీసులు జారీచేశారు. నోటీసుకు సమాధానం ఇవ్వాలని మాత్రమే నోటీసులిచ్చామని పోలీసులు తెలిపారు.

## కేసు క్లియరెన్స్ రేట్.. 100%

సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ లాంటి సంస్థల సహకారంతో టాటా ట్రస్టు ఈ అధ్యయనం నిర్వహించింది. 2019 నుంచి ఈ అధ్యయనం చేస్తోంది. దేశవ్యాప్తంగా 2025లో హైకోర్టుల్లో మొత్తం మంజూరు చేసిన పోస్టుల్లో 33 శాతం జడ్జీల పోస్టులు ఖాళీగా ఉన్నా యి. అత్యధికంగా అలహాబాద్, మధ్య ప్రదేశ్ హైకోర్టులో ఒక్కో న్యాయ మూర్తిపై 15 వేల కేసుల పని భారం ఉంది. తెలంగా ణలో 42 మంది (32 శాశ్వత, 10 అద నపు) జడ్జీలకుగాను 30 మందే ఉన్నారు. సుమారు 30 శాతం (12 పోస్టులు) ఖాళీలున్నాయి. రాష్ట్ర జనాభా సుమారు 3.7 కోట్లుకాగా మంజూరు చేసిన పోస్టుల ప్రకారం ప్రతి 8.8 లక్షల మందికి ఒక హైకోర్టు జడ్జి ఉండాలి. కానీ ప్రస్తుతం ప్రతి 12.3 లక్షల మందికి ఒక జడ్జీ ఉన్నారు. తెలంగాణలో ఒక్కో న్యాయ మూర్తిపై 4,000 కేసుల పనిభారం పడు తోంది. దేశవ్యాప్తంగా జిల్లా కోర్టుల్లో 21 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక్కో న్యాయమూర్తిపై 2,200 కేసుల పనిభారం ఉంది. తెలంగాణలో 655 మంది జడ్జీలు ఉండాల్సి ఉండగా 440 మందే ఉన్నారు. సుమారు 215 పోస్టులు ఖాళీలున్నాయి.



## శ్రీ బాల త్రిపుర సుందరి దేవికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 16.ప్రకాశం జిల్లా, త్రిపురాంతకంలో కొలువుతీరిన శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారిని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. గర్భాలయంలో ప్రతిష్ఠించబడిన శక్తివంతమైన అమ్మవారి శ్రీ చక్రానికి కుంకుమార్చన, విశేష పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కొండపైన కొలువుతీరిన శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారిని దర్శించుకొని, విశేషాభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా,దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్వామి వార్ల చిత్రపటాన్ని బహుకరించి, తీర్థప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి సతీమణి శోభారాణి, తనయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గా డాక్టర్ సయ్యద్ అహ్మాద్

**పేదల పక్షాన పోరాడె యోధుడు..!! తన వాక్ చాతుర్యముతో ఎదుటివారిని ప్రశ్నించగలిగే సమర్ధుడు... "ఈ డాక్టర్ సయ్యద్ అహ్మాద్"**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 16 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా "కాంగ్రెస్ పార్టీ డిస్టిక్ అఫీషియల్ స్పోకెన్ పర్సన్ గా" రైల్వేకోడూరు కంటి డాక్టర్ సయ్యద్ అహ్మాద్ ని పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల రెడ్డి నియమించడం జరిగింది... ఈ సందర్భంగా సయ్యద్ అహ్మాద్ మాట్లాడుతూ, తన మీద ఎంతో నమ్మకంతో పిసిసి అధ్యక్షురాలు షర్మిల మరియు డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ ఎంతో బాధ్యతా యుత మైన స్థానాన్ని తనకు కల్పించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకున్నారు... మరియు ఇందుకు సహకరించిన రైల్వే కోడూరు కన్వీనర్ గోశాల దేవి కి మరియు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు శాంతయ్య గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి ఎంతో బాధ్యతగా మరియు జిల్లా ప్రజల సమస్యల పరిష్కార గొంతుకై తన వంతు పూర్తి బాధ్యతలు నిర్వర్తిస్తానని ప్రమాణం చేశారు.



## నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 16.

వినుకొండ పట్టణం, శృంగవరపు వనంలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు లి ముఖ్య అతిథిగా హాజరై, లివాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యానికి స్వచ్ఛమైన నీరు చాలా ముఖ్యమని, ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో ప్రజల తాగునీటి సమస్య తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు ,జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





## వాహనం ఢీకొని గేదె మృతి


జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 16, వెల్దుర్తి.టాటా మ్యాక్సీ ఢీకొని గేదె చనిపోయిన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది దాటిన తర్వాత, రచ్చుమల్లపాడు అడ్డరోడ్డు వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళ్తే... మాచర్ల నుండి వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామానికి వెళ్తున్న గేదెలను మార్కాపురం నుండి మాచర్ల కి కూరగాయల లోడు తో వస్తున్న ఏపీ 07 టిఎన్ 1973 నెంబర్ గల మ్యాక్సీ డ్రైవర్ నిద్ర మత్తులో గమనించక అతివేగంగా రావటం వల్ల ఈ సంఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. గేదెల ఓనర్ చనిపోయిన గేదె కి నష్టపరిహారం చెల్లించాలని ఆ వాహనాన్ని ఆపివేశారు. వాహన డ్రైవర్ పదివేలు ఇస్తామని చెప్పగా అందుకు అంగీకరించని గేదెల ఓనర్ పోలీసులను ఆశ్రయించారు.

# ప్రభుత్వాలు మారినా తీరు మార్చుకోని... "వైస్ ఛాన్సలర్ గోపాల్" ..??


**ప్రభుత్వం మారి 10 నెలలు అవుతున్న తన వైనం మార్చుకోని ఉద్యాన యూనివర్సిటీ వి సి.**

**పైకి ఫోటోలు మార్చినా లోపలంతా వై ఎస్ ఆర్ సి పి జపం**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 16 జనసముద్రం న్యూస్



అమరావతి న్యూస్:-2016 లో కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ గా నియమితులైన డాక్టర్ కె గోపాల్ 2019 వ సంవత్సరంలో వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వం రాగానే రిజిస్ట్రార్ అయ్యారు. గత ప్రభుత్వంలో కమ్మ సామాజిక వార్గనికి చెందిన అనేకమంది టీచింగ్ స్టాఫ్ ను అనేకవిధాలుగా విధింపులకు గురిచేసాడు అన్న విమర్శలు ఉన్నాయి. సీనియర్ ప్రొఫెసర్ అన్న కారణంగా ప్రభుత్వం ఇంచార్జి వైస్ ఛాన్సలర్ నియమించింది. అప్పటికే ఉద్యోగుల నుండి గవర్నర్ కు ప్రభుత్వానికి అతని అవినీతి పైన చేతగానితనం పైన అనేక ఫిర్యాదులు ఉన్నాయ. ఇంచార్జి వి సి అయ్యాక కూడా అదే తంతు ఏ మాత్రం మారని వైనం. ప్రభుత్వం మారి 10 నెలలు అవుతుంది పైకి ముఖ్యమంత్రి ఫోటో, ఉప ముఖ్యమంత్రి ఫోటో పెట్టుకున్నప్పటికి తన వైఖరిలో మార్పు రాలేదని తెలుస్తుంది. ఈ మధ్య ఒకరోజు యూనివర్సిటీ అధికారులతో మరియు బయటి సీనియర్ ప్రొఫెసర్లతో కాన్ఫరెన్స్ జరిగింది అయితే ముఖ్యమంత్రి ఫోటోకు బదులు వై ఎస్ ఆర్ ఫోటోతో కాన్ఫరెన్స్ జరిపించాడు అందులో ప్రముఖ శాస్త్రవేత్తలు పాల్గొన్నట్లు కొందరు వారిస్తున్న వినలేదని సమాచారం. ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ అభిమాన ఉద్యోగులను అనేకమందిని అనేక విధాలుగా వి సి మరియు రిజిస్ట్రార్ బదిలీలు చేస్తున్నారని మరియు అనవసరంగా వేదిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి... గతంలో ఒక లేడీ వెటర్నరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ హార్టికల్చర్ యూనివర్సిటీలోని




వెంకటగిరిలో చేస్తూ ఎస్ వి వెటర్నరీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సెలెక్ట్ అయ్యారు అప్పటికే రెండేళ్లు సర్వీస్ పూర్తి చేసిన ఆ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇక్కడ రాజీనామా ఇచ్చి వెటర్నరీ యూనివర్సిటీ లో చేరుటకు నిశ్చాయించుకొని తనను రిలీవ్ చెయ్యాల్సిందిగా కోరినప్పటికి నిభంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ రిలీవ్ చెయ్యకుండా అనేక ఇబ్బందులు పెట్టారు అని తెలిసింది, ఉద్యాన కళాశాలలో చేస్తున్న ఒక సీనియర్ ప్రొఫెసర్ను కరోనాలాంటి కష్టకాలంలో విజయవాడలోని ప్రభుత్వ శాఖకు బదిలీచేసి ఇబ్బందులు పెట్టినట్లు సమాచారం 2020 సంవత్సరంలో అధికారికంగా యూనివర్సిటీలోని అందరు పరిశోధన స్థానం అధిపతులకు మరియు కళాశాలలకు సాక్షి న్యూస్ పేపర్ కొనాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏదిఏమైనా ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ రంగు పూసుకొని కొన్ని సామజిక వార్గనికి చెందిన వారిని బదిలీ చేస్తూ పబ్బం గడిపేస్తున్నట్లు సమాచారం... ఇలాంటి వారి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కొందరు విద్యావేత్తలు వాపోతున్నారు.



## నల్లమారు రామసుబ్బారెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా అన్నసంతర్పణ

ఓబులవారిపల్లి ఏప్రిల్ 16, జన సముద్రం, న్యూస్ ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం కోమంతరాజుపురం గ్రామపంచాయతీ కీర్తిశేషులు నల్లమారు రామసుబ్బారెడ్డి 7,వ వర్ధంతి 16-04-25,సందర్భంగా వారి ధర్మపత్ని నల్లమారు. సరస్వతి, నల్లమారు .దిలీప్ కుమార్ రెడ్డి , నల్లమారు. శివకుమార్ రెడ్డి వారి కుమార్తె వనజా రెడ్డి, కీర్తిశేషులు నల్లమారు రామసుబ్బారెడ్డి గారి జ్ఞాపకార్థం ఓబులవారిపల్లి మండలం ముక్కా వారి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వృద్ధులకు దివ్యాంగులకు బాలికలకు వృద్ధ మహిళలకు వృద్ధ పురుషులకు, బాలురకు బాలికలకు అద్భుతమైన ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేశారు ఉదయం పుల్కా అన్నం, చెట్ని ,మరియు పొంగల్, సాంబార్ ఏర్పాటు చేశారు మధ్యాహ్నం ప్రత్యేకమైన వెజిటబుల్ కలర్ బిర్యానీ, ఉర్లగడ్డ కుర్మా, గోంగూర, పెరుగు చెట్నీ ,సాంబార్, తెల్ల అన్నం సాంబార్, పెరుగు, రసం, అరటిపండు, కారా తో ప్రత్యేక అన్నదానం ఆశ్రమం బృందం సిద్ధమ్మ ఆధ్వర్యంలో అందరూ ఆకలి తీర్చుకున్నారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీరుస్తున్న ప్రతి ఒక్కరూ నల్లమారు రామసుబ్బారెడ్డి గారికి ప్రత్యేక నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా కదం తొక్కిన ముస్లింలు.





పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 16.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల నందు ముస్లిం లు కేంద్రంలో గల ఎన్డీఏ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కదం తొక్కారు. ముందుగా స్థానికంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగాన్ని , భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను కాపాడాలంటూ నినాదాలు చేశారు. అనంతరం నూర్ మసీద్ నుంచి రింగ్ రోడ్డు వరకు ముస్లిం ఆస్తులను హక్కులను కాపాడాలంటూ ర్యాలీ నిర్వహించారు. రింగ్ రోడ్డు నుండి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయమునకు చేరుకున్నారు. అనంతరం ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు హిందూ ముస్లింల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.





## విక్టరీ హైస్కూల్లో ఉచిత వైద్య శిబిరం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 16 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులోని విక్టరీ హైస్కూల్లో విక్టరీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు... లీలావతి డయాబెటిస్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి సహకారంతో స్కూల్ కరస్పాండెంట్ నరసింహారెడ్డి శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి 350 మంది హాజరయ్యారు. వారికి చికిత్సలు చేసి మందులు పంపిణీ చేసినట్లు నరసింహారెడ్డి విలేకరుల సమక్షాన తెలిపారు..

## స్వయం స్వశక్తి తో ఎదుగుతున్న నాయకుడు.. "కె కె చౌదరి"

**నెల్లూరు సిటీ నియోజకవర్గానికి, రాష్ట్ర పార్టీ పరిశీలకులుగా నియమితులైన "చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి"**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఏప్రిల్ 16 జనసముద్రం న్యూస్

అమరావతి న్యూస్:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరి ని నెల్లూరు సిటీ నియోజకవర్గానికి రాష్ట్ర పార్టీ పరిశీలకులుగా నియమించారు.కె కె చౌదరి మాట్లాడుతూ పార్టీ పెద్దలు నా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు "పోగూరు నారాయణ" తో కలిసి నెల్లూరు సిటీ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు సమన్వయానికి కృషి చేస్తానని తెలియజేశారు.



## 700 లీటర్ల బెల్లం ఊట, 15లీటర్ల నాటుసారా సీజ్

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 16, వెల్దుర్తి. ది 16.04.2025 తేదీన అసిస్టెంట్ కమిషనర్ గుంటూరు (ఎన్ఫోర్స్మెంట్), అసిస్టెంట్ ప్రొహిబిషనచ %డ% ఎక్సైంజ్ సూపర్డెంట్ (ఎన్ఫోర్స్మెంట్), అసిస్టెంట్ ప్రొహిబిషన్ %డ% ఎక్సైంజ్ సూపర్డెంట్, నరసరావుపేట వారి ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ గుంటూరు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మాచర్ల , ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఓఎస్ పిఎఫ్ నరసరావుపేట వారు వారి సిబ్బంది తో కలసి , బుధవారం ఉదయం తెల్లవారుజామున పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని కొత్తపుల్లారెడ్డి గూడెం గ్రామ అటవీ ప్రాంతములో నాటు సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించి 700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 15 లీటర్ల నాటు సారాయి ని సీజ్ చేయటమైనది. ఈ కేసులలోని ముద్దాయిలను త్వరలో అరెస్ట్ చేస్తామని మాచర్ల ప్రొహిబిషన్%డ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.



## దివ్యాంగ విద్యార్థులకు 14 ట్రై సైకిల్స్ పంపిణీ.. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

లింగపాలెం,జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 16

జిల్లా విద్యా శాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ధర్మాజీగూడెం భవిత పాఠశాల నందు బుధవారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు 14 మంది విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాలు 2,05, 797 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పంపిణీ చేశారు. ఈ ఉపకరణాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు.



## "ప్రజలతో ఎమ్మెల్యే "

## కార్యక్రమం లో పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే రోషన్

### 96 మంది ఇచ్చిన అర్జీలను అధికారులు సత్వరమే పరిష్కరించాలి

లింగపాలెం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16

ప్రజా అర్జీలను సత్వరమే పరిష్కరించాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.



## ఇంటర్ ఫలితాలలో జిల్లాకి, జీలుగుమిల్లి మండలాని పేరు తెచ్చిన విద్యార్థినులను సత్కరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏప్రిల్ 17ఏలూరు జిల్లా/జీలుగుమిల్లి మండలం : గవర్నమెంట్ కాలేజీలో చదువుతున్న గడ్డం పండు కుమార్తెలు గడ్డం తులసి,పూజ ఇరువురిని ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ మరియు ఫస్ట్ ఇయర్ డిస్టిక్ ఫస్ట్ మరియు కాలేజీ ఫస్ట్ వచ్చినందుకు గాను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారికి చిరు సన్మానం MLA చిర్రి బాలరాజు చేశారు. సెంట్రింగ్ పని చేస్తున్నటువంటి వారి నాన్నని అభినందించారుతులసి, పూజ చదువులుకి ప్రోత్సాహకంగా 20,000/- రూపాయలు అందించారు అదేవిధంగా పై చదువులు కొరకు ఏ అవసరం ఉన్న ఈ అన్నయ్య తోడుంటారని , ఇంకా మరెన్నో విజయం సాధించాలని ఆశీర్వదించారు.

## మరుగుదొడ్లను శుభ్రం చేయడానికి

## ఒకే వ్యక్తిని నియమించడం సరైన పద్ధతి కాదు...

### అదనంగా మరో నలుగురిని నియమించాలి..

### టిఆర్ జిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ డిమాండ్.



దామరచర్ల మండలం.ఏప్రిల్ 16.(జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల విద్యాసంస్థలో అనేక సంవత్సరాల నుండి మురుగు దొడ్లను శుభ్రం చేయడానికి ఒకే వ్యక్తిని నియమించి గొడ్డు చాకిరి చేయించడం సరైన పద్ధతి కాదని విద్యార్థినులకు మురుగుదొడ్లు శుభ్రత లేక తీవ్రమైన అసౌకర్యం కలుగుతుందని టిఆర్ జిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవినాయక్ ఖండించారు,మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ సుమారుగా 140 స్నానం చేసే గదులతో పాటుగా మరుగుదొడ్లకు శుభ్రం చేసేందుకు గాను ఒకే వ్యక్తి ఉండడం వలన స్నానం చేసే గదులు మరియు మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయని దానివల్ల విద్యార్థినులకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం 800 మంది బాలికలకు ప్రత్యేక అవసరాల కోసం 140 మరుగుదొడ్లు మరియు స్నానగదులను నిర్మించినప్పటికీ సరిపోను సిబ్బందిని నియమించకపోవడం శోచనియమని విమర్శించారు, ఇప్పటికైనా గిరిజన గురుకుల విద్యాసంస్థల ఉన్నతాధికారులు బాలికలకు కలిగే అసౌకర్యాల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే కనీసం నలుగురు మహిళ కార్మికులను నియమించాలని ఇట్టి సమస్యపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే గిరిజనులను మరియు విద్యార్థులను ఏకం చేసి బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.



## జీలుగుమిల్లి ప్రభుత్వ

## ఆసుపత్రికి నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ మౌలిక సామాగ్రి పంపిణీ

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

ఏప్రిల్ 16జీలుగుమిల్లి,మండల కేంద్రం ప్రభుత్వాసుపత్రికి జంగారెడ్డిగూడెం నవభారత్ పామాయిల్ (ఏఎస్ చౌదరి ఫౌండేషన్ సిఎస్ఆర్ యాక్టివిటీ-ఎన్ బి ఎల్ ) ఫ్యాక్టరీ మౌలిక సామాగ్రి అందించి తన సేవా గుణాన్ని చాటుకుంది. బుధవారం నవభారత పామాయిల్ ఫ్యాక్టరీ పి ఆర్ ఓ ఏవి రాఘవరావు రూ. 5.00 లక్షలు విలువైన (కంప్యూటర్, ఏసి, బీరువాలు, కుర్చీలు, ఫ్యాన్లు) అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి రోగుల సౌకర్యార్థం ఉచితంగా సామాగ్రి అందజేయడం పట్ల పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఫ్యాక్టరీ పిఆర్వో ఏవి రాఘవరావు మాట్లాడుతూ ఎస్ ఎస్ చౌదరి ఫౌండేషన్ పోలవరం నియోజకవర్గంలో రూ 45.00 లక్షల రూపాయలు విలువైన సామాగ్రిని ప్రభుత్వ ఆసుపత్రులకు అందించిన తెలిపారు. జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి గత సంవత్సరం కూడ రూ. 5.5 విలువైన సామాగ్రిని అందించినట్లు తెలిపారు. నవభారత్ పామాయిల్ యాజమాన్యం రైతుల సంక్షేమమే కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటుందని అన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పామాయిల్ రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన అన్ని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చాట్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, గారపాటి శ్రీను, కోలా లక్ష్మణ్, కొర్ల సత్యనారాయణ, ఆసుపత్రి సిబ్బంది కూరం ప్రసాద్, మంగ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుండి విద్యుత్ ప్లాంట్ మాకు వద్దు బాబోయ్ అంటున్న గ్రామస్తులు

జనసముద్రం న్యూస్: బిక్కవోలు, ఏప్రిల్:16 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోచెత్త నుండి విద్యుత్ ప్లాంట్ ను వ్యతిరేకిస్తూ కలెక్టర్ కి వినతి పత్రం అందించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, బలభద్రపురం వైయస్ఆర్‌సీపీ నాయకులు.. బిక్కవోలు మండలం కాపవరం గ్రామ పరిధిలో బలభద్రపురం గ్రామానికి అత్యంత సమీపంగా ఏర్పాటు చేయనున్న చెత్త నుండి విద్యుత్తు తయారీ ప్లాంట్ ని వ్యతిరేకిస్తూ బలభద్రపురంలో ప్రజలు వ్యతిరేకం అయితే తెలిపారు.గ్రామస్తులు తరపున బలభద్రపురం గ్రామ వైయస్ఆర్‌సీపీ నాయకులు అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజమహేంద్రవరం కలెక్టర్ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ని కలసి వినతి పత్రం అందించారు.ఇప్పటి కే గ్రామం లో ప్రజలు అనారోగ్యం తో బాధ పడుతున్న పరిస్థితి లో మరల ఈ ప్లాంట్ రావడం వలన ఈ ప్లాంట్ ఏర్పాటు వలన కలిగే అనారోగ్య సమస్యలు, చెత్త తరలించే వాహనాలు తిరగడం వల్ల వచ్చే ట్రాఫిక్ సమస్యలు తో పాటు పలు అంటు వ్యాధులు ప్రబలడానికి ఉన్న అవకాశాలను కలెక్టర్ కు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ అన్ని అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.కలెక్టర్ ని కలిసిన వారిలో



బలభద్రపురం గ్రామ వైస్సార్సీపీ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరామారెడ్డి,(కోట రాము),ఎస్సీ విభాగం నాయకులు గుబ్బల లాజర్ బాబు, ఎంపీటీసీ సభ్యులు సబ్బెళ్ళ సుజాతావీర రాఘవరెడ్డి, పడాల వెంకటరెడ్డి (మిఠాయి) తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్

## ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు





జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్16 కె.వి.యన్.ప్రభుకుమార్ వారి ఆదేశాలు మేరకు, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %ఆ% ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా భుక్య వేంకటేశ్వర రావు ఏ నాయిన, అను వ్యక్తి కు సంబంధించిన ప్లాస్టిక్ డ్రమ్స్ లో నిల్వ ఉంచిన (750) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి , (2) లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది!అలాగే పాత నాటు సారాయి కేసులలో (5) గురు నిందితులు భూక్యా బుజ్జి, పలగాని రాటాలు, ఇంజుమూడి రాంబాబు, భాస్కర శ్రీ సాయి రంగ ప్రకాష్, వజ్రపు మహేశ్వర రావు బైండ్ ఓవర్ బాండ్ ఉల్లంఘన చేసినందుకు గాను మండల మెజిస్ట్రేట్ వారు జరిమాన విద్దించినారు! ఈ రోజు చింతలపూడి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారు నాటు సారా నిందితుడు కి బెల్లం సరఫరా చేసినందుకు రూ:50,000/- జరిమానా విధించినారు! ఈ దాడులలో చింతలపూడి పోలీసు సి.ఐ . రాజశేఖర్ , పోలీసు ఆసి ,పోలీసు హెడ్ కానిస్టేబుల్, భీమడోలు స్టేషన్ సి.ఐ. బి.సత్యనారాయణ, ఏలూరు స్టేషన్ సి.ఐ. ధనరాజ్ , ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ.ఫణి కుమార్ , ఇస్టఫ్ ఏలూరు ఎస్.ఐ.ఎండ్.ఆరిఫ్ , స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

## ఏప్రిల్ 18న మాచర్ల లో జరుగనున్న రాష్టస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదినాన్నిం పురస్కరించుకుని రాష్టస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ**

**ఫైనల్ మ్యాచ్లో పోటీ పడనున్న బి.ఎస్.ఆర్ యూత్ టీం, మరియు అడిగొప్పల యూత్ టీం**



జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 16 పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో ఏప్రిల్ 18 న, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలో యువ క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు స్థానిక ఎస్ కేబీఆర్ గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్ నందు ఈ నెల 8 వ తేదీ నుండి రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. గత 10 రోజుల నుంచి జరుగుతున్న ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ కు 24 జట్లు పాల్గొనగా, బుధవారం జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్లో బిఎస్ఆర్ యూత్ టీం, మరియు అడిగోప్పల యూత్ టీం ఫైనల్ చేరుకున్నాయి.బి ఎస్ ఆర్. యూత్ టీం బ్యాట్స్మెన్ యం. రాజశేఖర్ రెడ్డి మరోసారి విధ్వంసకర బ్యాటింగ్ చేసి 15 బంతుల్లోనే 30 పరుగులు చేసి తన టీమ్ ని ఫైనల్ కి చేర్చి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక అయ్యాడు. బౌలర్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీసుకున్నాడు. మరో సెమీఫైనల్ లో అడిగొప్పల యూత్ టీం, డార్క్ నైట్ టీం పై గెలిచి ఫైనల్ చేరింది.ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ ను జూలకంటి గౌతమ్ రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, బోయ వెంకటరామి రెడ్డి, దుర్గెంపూడి శశి భూషన్ రెడ్డి, వార్ల ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుంది. మెదటి బహుమతి 50,116/- ంషీల్డ్. (స్పాన్సర్:జూలకంటి గౌతమ్ రెడ్డి.)రెండవ బహుమతి : 30,116/- ం షీల్డ్. (స్పాన్సర్:జూలకంటి అక్కి రెడ్డి).మూడవ బహుమతి: 20,116/- ం షీల్డ్, (స్పాన్సర్: దుర్గెంపూడి శశి భూషన్ రెడ్డి, మరియు బోయ వెంకటరామి రెడ్డి). మ్యాన్ ఆఫ్ ది



సిరీస్ : 3,116/- ం షీల్డ్. (స్పాన్సర్: జూలకంటి చిరంజీవి రెడ్డి).బెస్ట్ బ్యాట్స్ మెన్: 2,116/- ం షీల్డ్, (స్పాన్సర్: శ్రీ గోగుల వెంకటరామి రెడ్డి).బెస్ట్ బౌలర్: 2,116/- ం షీల్డ్, స్పాన్సర్:(పంగులూరి పుల్లయ్య). ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, షీల్డ్, (స్పాన్సర్: మద్దిగపు చిన్న వెంటరామి రెడ్డి, మద్దిగపు శ్రీనివాసరెడ్డి (పెద్ద బుల్లి),ఫైనల్ మ్యాచ్ తేది 18-04-2025 ఉదయం 8:00 గంఎలకు ఎస్ కే బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్స్ నందు నిర్వహించ బడునని ఆర్గనైజర్స్ కే.సాయినాథ్, యు.శివ నాగరాజు తెలియజేశారు.

## నరసరావుపేటలో ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ కమిటి ఆధ్వర్యంలో తనిఖీలు

పల్నాడు బ్యూరో, జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 16.

పల్నాడు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణ పల్నాడు రోడ్డులోని హోటళ్ళలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. టి స్టాల్ లో వినియోగిస్తున్న లూజ్ పాలు మరియు టి పొడి సాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపారు. ఫ్రిడ్జ్ లో వున్న పెరుగు, మజ్జిగా ప్యాకెట్లు, కూల్ డ్రింక్స్ మరియు బాధంపాల ముగింపు తేదీలను తనిఖీ చేసారు. అలాగే హోటళ్ళలో పరిసరాల శుభ్రత పాటించాలని, ఫ్రిడ్జ్ లను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసుకోవాలని, డస్ట్ బిన్ ఏర్పాటు చేసి వాడిన టీ కప్పులను అందులో వేసేలా చూడాలని, టీ తయారు చేసే పాత్రలను ప్రతి రోజు శుభం చేయాలని హోటల్ యజమానులకు తెలియజేసారు. అలాగే వినియోగించే వస్తువుల ముగింపు గడువు ప్రతి రోజు పరిశీలించి గడువు ముగిసిన వస్తువులను తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ లక్ష్మీనారాయణ మీడియతో మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యపాలు కాకుండా ఉండేందుకు రాష్ట్ర సివిల్ సప్లైస్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ ప్రాంతాలలో తనికీలు నిర్వహించి నిబంధనలు పాటించని హోటళ్ళు మరియు షాపులపై కేసులు రాయటం జరిగిందని, అందులో భాగంగా నరసరావుపేట పట్టణంలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ త్వరలో జిల్లాలోని అన్ని హోటల్స్



మరియు రెస్టారెంటులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కూడా తనిఖీ చేయడం జరుగుతుందని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో వీరితో పాటు ఎ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర క్రియాశీల కార్యదర్శి కె.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని

## ప్రారంభించిన పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో మంగళవారం. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన ఉచితగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గురజాల నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు ఆర్యవైశ్య నాయకులతో కలిసి ప్రారంభించారు. ఎండ్ల కాలంలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు, ఎండ తాపాన్ని తగ్గించేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు పాండురంగ...



## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి ఎంపీడీవో.

పుల్లల చెరువు,ఏప్రిల్ 16 జన సముద్రం న్యూస్.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల కు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో బండారు.శ్రీనివాసులు కోరారు.మండలంలోని షెడ్యూల్డ్ (ఎస్సి)కులాలకు చెందిన లబ్ధిదారులు మే 13 వ తేదీ వరకు ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.రుణాలకు దరఖాస్తు చేసుకునే వారు 21 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని,ఆధారకార్డు,బియ్యం కార్డు,కులం,ఆదాయ ధ్రువపత్రాలు,పుట్టినతేదీ సర్టిఫికెట్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,ఫోన్ నెంబర్ ఉన్న వారు ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.మండలం.లోని ఎస్సి కులములము చెందిన అభ్యర్థులు రుణాల కోసం ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.



## మాచర్ల పట్టణ మాల

## మహానాడు అధ్యక్షుడిగా దొడ్డా నియామకం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 16, మాచర్ల, పల్నాడు జిల్లాబీ

మాల మహానాడు మాచర్ల పట్టణ అధ్యక్షులుగా పసుపు సైనికుడు,సోదరుడు దొడ్డా చంద్రశేఖరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## నరసరావుపేటలో ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ కమిటి ఆధ్వర్యంలో తనిఖీలు

పల్నాడు జిల్లా, నరసరావుపేట...

పల్నాడు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణ పల్నాడు రోడ్డులోని హొటల్స్ లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. టి స్టాల్ లో వినియోగిస్తున్న లూజ్ పాలు మరియు టి పొడి సాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపారు. ఫ్రిడ్జ్ లో వున్న పెరుగు, మజ్జిగ ప్యాకెట్లు, కూల్ డ్రింక్స్ మరియు బాధంపాల ముగింపు తేదీలను తనిఖీ చేసారు. అలాగే హొటల్స్ లో పరిసరాల శుభ్రత పాటించాలని, ఫ్రిడ్జ్ లను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసుకోవాలని, డస్ట్ బిన్ ఏర్పాటు చేసి వాడిన టీ కప్పులను అందులో వేసేలా చూడాలని, టీ తయారు చేసే పాత్రలను ప్రతి రోజు శుభం చేయాలని హొటల్ యజమానులకు తెలియజేసారు. అలాగే వినియోగించే వస్తువుల ముగింపు గడువు ప్రతి రోజు పరిశీలించి గడువు ముగిసిన వస్తువులను తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ లక్ష్మీనారాయణ మీడియతో మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యపాలు కాకుండా ఉండేందుకు రాష్ట్ర సివిల్ సప్లైస్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు జిల్లాలో వివిధ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని హొటళ్ళు మరియు షాపులపై కేసులు రాయటం జరిగిందని, అందులో భాగంగా నరసరావుపేట పట్టణంలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ త్వరలో జిల్లాలోని అన్ని హొటల్స్ మరియు రెస్టారెంటులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కూడా తనిఖీ చేయడం జరుగుతుందని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో వీరితో పాటు ఎ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర క్రియాశీల కార్యదర్శి కె.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.





## చింతలపూడి ఏరియా హాస్పిటల్ కి 10 లక్షల రూపాయల

## విలువైన వైద్య సామగ్రి పరికరాలు రావడం జరిగింది

జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 16

చింతలపూడి పట్టణం లో ఏరియా హాస్పిటల్ నందు ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ మరియు ఎంపీ పుట్ట మహేష్ కృషి ద్వారా చింతలపూడి ఏరియా హాస్పిటల్ కి 10 లక్షల రూపాయల విలువైన వైద్య సామగ్రి పరికరాలు రావడం జరిగింది, ఈ సామాగ్రి ని పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మరియు శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ కలిసి హాస్పిటల్ సూపరింటెండెంట్ అందించడం జరిగింది, ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉల్లాస్ మొదటి ఫేజ్ లో 10,164 మందికి అక్షరాస్యత

### రెండవ ఫేజ్ లో 30,000 మందిని అక్షరాస్యులను తయారు చేస్తాం


### జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



నరసరావు పేట, ఏప్రిల్ 162024-25 లో ఉల్లాస్ ( అందరికీ అక్షరాస్యత ) కార్యక్రమం మొదటి విడత ద్వారా జిల్లాలో చదవడం, రాయడం రాని 10,707 మందిని అక్షరాస్యులను చేశామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. 2025-26 విద్యా సంవత్సరంలో 30,000 మంది విధాన, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యులను తయారు చేయాలని అధికారులకు లక్ష్యంగా నిర్దేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఉల్లాస్ పథకంపై జిల్లాస్థాయి కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. మొదటి ఫేజ్ లో కేవలం గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రెండవ ఫేజ్ లో పట్టణ ప్రాంతాల్లో సైతం నిరక్షరాస్యులను గుర్తించి తరగతులు నిర్వహించాలన్నారు. ఆ మేరకు మున్సిపాలిటీల్లో ప్రాంతాల్లో ఉల్లాస్ సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. సెర్ప్, మెప్మా లబ్ధిదారులు, జెడ్పీ, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది, అంగన్ వాడీ సహాయకులు, ఉపాధి హామీ కూలీలలో నిరక్షరాస్యులను గుర్తించి నమోదు చేయాలన్నారు. సెర్ప్, మెప్మా అధికారులు ప్రతి పది మంది అభ్యాసకులకు ఒక విద్యా వాలంటీర్ చొప్పున నియామకాలు చేపట్టాలన్నారు. ఆఫ్ లైన్, ఆన్ లైన్ విధానాల్లో తరగతులు నిర్వహించి జిల్లాలోని ప్రతి ఒక్కరూ రాయడం, చదవడం, ఆర్థిక లావాదేవీలు చేయగలిగేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్య అధికారి జగన్ మోహన్ రావు, డీఈవో చంద్రకళ, డీఆర్డీఏ పీడీ ఝాన్సీ రాణి, గ్రామ %ఉ% వార్డు సచివాలయాల నోడల్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ, సీ.ఎం, చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా

### పేద మహిళలకు కుట్టు మిషన్లు వితరణ భారీ అన్నదానం




ముక్కా వారి పల్లె ,, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పేద మహిళలకు టైలరింగ్ కుట్టు మిషన్లు వితరణ చేయనున్నట్లు అనంతరం భారీ అన్న సంతర్పణ అంతకుముందు భారీ కేక్ కటింగ్ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం నందు 20-04-2025 తేదీన ఉదయం 10 గంటల నుండి కార్యక్రమాలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిమానులు అన్నదానం కొరకు నిత్యవసర సరుకులను స్వయంగా అందజేయవచ్చని జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ స్వామి ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు టైలరింగ్ కుట్టు మిషన్లు కొరకు ఓబులవారిపల్లె మండల వ్యాప్తంగా పేద మహిళలు అర్హులైన వారు దరఖాస్తు చేసుకొనవలెను 17 ౦4- 2025, మరియు 18-04-2025 రెండు రోజులు మాత్రమే దరఖాస్తు ఆహ్వానం కలదని ప్రత్యేకంగా తెలిపారు అర్హులైన వారిని గుర్తించి ఉచితంగా టైలరింగ్ కుట్టు మిషన్లను పేద మహిళలకు అందజేస్తారని ఇప్పటివరకు రెండు మార్లు ఉచితంగా కుట్టు మిషన్లు వితరణ చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజున కుట్టు మిషన్లు వితరణ చేయడం జరిగిందని తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి శ్రీమతి నారా భువనేశ్వరి పుట్టినరోజున టైలరింగ్ కుట్టు మిషన్లు విరాళంగా అందించడం జరిగిందని మూడవసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజున పేద మహిళలకు టైలరింగ్ కుట్టు మిషన్లు ఉచితంగా అందిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రత్యేకంగాతెలిపారు. సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 9703105755, 7386101853, 9030068619,9440883354.




# బలభద్రపురం లో ఎన్ సి డి సి డి 3.0సర్వే చేస్తున్నవైద్య బృందం



జనసముద్రంన్యూస్: బిక్కవోలు,ఏప్రిల్:16తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం లో బలభద్రపురం గ్రామం లో ఎన్ సి డి సి డి 3.0 సర్వే లో భాగంగా 8 వైద్య ఆరోగ్య సిబ్బంది బృందాలతో సర్వే జరుగుచున్నదని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా కె వెంకటేశ్వర రావు తెలియ చేశారు. బుధవారం బిక్కవోలు మండలం లో వైద్య బృందం ప్రతి ఇంటిని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలియ చేస్తూ, ఈ సర్వే లో భాగంగా 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరిని ఆరోగ్య పరీక్షలు నిర్వహించి , ఆ డేటా ను నిక్షిప్తం చేస్తున్నట్లు తెలిపారు.ఆరోగ్య పరీక్షల్లో భాగంగా రక్త పోటును (BP), మధుమేహం (డయాబెటిస్), రక్త హీనత (HB), రొమ్ము క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ పరీక్షలను చేయడం జరుగుతుంది. అలాగే స్త్రీ పురుషులలో వచ్చే రోగాలు గురించి వివరంగా తెలియజేయటం జరుగుతుందన్నారు. పైన పేర్కొన్న వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లు, జీవన శైలి గురించి తెలియజేస్తున్నాము. అలాగే గ్రామం లో ఉన్న 10 వేల జనాభాను ఇంటింటి సర్వే ద్వారా పూర్తి చేయగలమని తెలియజేస్తున్నాము. ఆరోగ్య విద్య ద్వారా ప్రజలను అప్రమతం చేసి వారిని మంచి ఆహారపు అలవాట్లకు మరియు జీవన శైలిలో మార్పు తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. నోటి, రొమ్ము మరియు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ మరియు ఇతరత్రా క్యాన్సర్ సంబంధించిన లక్షణాలు గుర్తిస్తే వెంటనే వారిని స్పెషలిస్ట్ డాక్టర్లకు రిఫర్ చేపించి తగినటువంటి వైద్య పరీక్షలు మరియు మందులు అందించడం జరిగిందని తెలిపారు.

## దిగ్విజయంగా ముగిసిన మెగా జాబ్ మేళా చింతలపూడి, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో



జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 16మంగళవారం రోజున నిర్వహించిన మెగా జాబ్ మేళా ప్రగతిశీలంగా, విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి 11 ప్రముఖ కంపెనీలు హాజరై, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి విచ్చేసిన సుమారు 247 మంది నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి 76 మంది నియామక పత్రం అందుకున్నారు అలాగే 87 మంది షార్ట్ లిస్ట్ లో అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ మహత్తర కార్యక్రమానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆదరణీయంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, "ఇలాంటి అవకాశాలను యువత అవకాశాలుగా భావించాలి, ప్రతి ఇంటర్వ్యూను ఒక సాధనంగా తీసుకుని ముందుకు సాగాలి" అని అన్నారు. యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ తరహా కార్యక్రమాలు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఇది కేవలం ఒక జాబ్ మేళా మాత్రమే కాదు, ఇది మా కళాశాలపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం. మన ప్రాంత యువతలో తెలివితేటలు, కష్టపడే ధైర్యం ఉన్నది. వారికి సరైన దారి చూపించగలిగితే వారు రాష్ట్ర స్థాయిలో "పేరు తెచ్చుకోగలరు" అని విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారి శ్రీ ఎన్. జితేంద్రబాబు మాట్లాడుతూ, "ప్రారంభంలో తక్కువ జీతం అయినా సరే, ఉద్యోగం చేయడం ద్వారా అనుభవం, అభివృద్ధి సాధ్యమవుతుంది. ఉద్యోగం కోసం ప్రదేశాలు మార్చడంలో "వెనుకాడవద్దు" అంటూ అభ్యర్థులను స్ఫూర్తిపరిచారు.ఈ మేళాలో పాల్గొన్న సంస్థలు ఐటీ, రిటైల్, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, ఎడ్యుకేషన్ రంగాలకు చెందినవిగా ఉన్నాయి. వాటిలోని హ్యూరయ ప్రతినిధులు అభ్యర్థుల కమ్యూనికేషన్, ప్రెజెంటేషన్, బేసిక్ స్కిల్స్ ఆధారంగా ఎంపిక ప్రక్రియను నడిపారు.కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. లవకుశ సమగ్రమైన సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, "ఈ మేళా ద్వారా విద్యార్థులు నేరుగా ఉద్యోగ అవకాశాలపై అవగాహనతో పాటు, పరిశ్రమలతో చక్కటి అనుసంధానం కలిగి అవకాశాలు పొందేలా చేయడమే మా ముఖ్య ఉద్దేశ్యం" అని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ కళాశాల పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని నిర్ణయించబడినట్లు కళాశాల సిబ్బంది తెలిపారు.

# మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

# నేటి (17/04/2025) గురువారం పర్యటన వివరాలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 16, మాచర్ల, వెల్దుర్తి. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిఉదయం గం౹౹ 09:30 ని౹౹ దుర్గి మండల ఎంపిడిఓ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సోదరులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేస్తున్నారు.ఉదయం గం౹౹ 11:00 ని౹౹ మాచర్ల పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు మంజుల వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం మరియు మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభిస్తారు.మధ్యాహ్నం గం౹౹ 12:00 ని౹౹ మాచర్ల పట్టణంలోని కూరగాయల మార్కెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు.సాయంత్రం గం౹౹ 04:00 ని౹౹ మాచర్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలిపింది





## ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

పుల్లల చెరువు,ఏప్రిల్ 16.జనసముద్రం న్యూస్ :-
ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈవో2 ఇందిరాప్రసాద్ అన్నారు.మండలకేంద్రమైన పుల్లల చెరువు లోని భవిత కేంద్రాన్ని ఎంఈవో ఇందిరాప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇందిరాప్రసాద్ క్రమం తప్పకుండా ఇంటి వద్ద విద్యార్థులు చేయవలసిన పనులను వారి తల్లిదండ్రులకు వివరించారు. మండలంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన పదిమంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఫిజియోథెరపి వైద్యులు వీరదాసు.అంకారావు వైద్యపరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్పీ తేజరూపిని,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి.

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 16:ఈరోజు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది.గ్రామానికి చెందిన దగ్గు రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గారికి 57,500 రూపాయలు. ముప్పు రేణుక గారికి 21000 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు.గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు నార్లగిరి మొగిలి.కిసాన్ సెల్ అధ్యక్షులు, పుల్లూరి సంపత్ రావు, మండ భాస్కర్. యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ, సుమన్ గౌడ్, వంగ నితిన్ గౌడ్, ముప్పు కుమార్ స్వామి. నార్లగిరి సందీప్ లు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలని కోనా సాగిద్దాం.

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.
ఆమనగల్ మండల్ కేంద్రంలో లోని రాంనూతల తండా గ్రామంలో " జై బాపు-జై భీమ్-జై సంవిధాన్" ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. జెండా ఎగరవేసి ప్రారంభించారుబుధవారం ఆమనగల్ మండల్ రంనూతల తండా లో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ముఖ్యఅతిథిగా హాజరై "జై బాపు-జై భీమ్-జై సంవిధాన్" ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రంనూతల తండాలో ప్రారంభించి పెదతండా, గ్రామాలలో జెండాలను ఆవిష్కరించి ప్రజా ప్రభుత్వ పథకాలను గడప గడప కు రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని వివరిస్తూ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహ. మాజీ జడ్పిటిసి. శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి. డిసిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి. జిల్లా నాయకులు గురం కేశవులు కృష్ణ నాయక్ కసిరెడ్డి శ్రీనివాస రెడ్డి మున్సిపల్ అధ్యక్షులు పసుపుల మానయ్య, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కవిత విజయ్, మాజీ సర్పంచులు ఆనంద్ శ్రీరాములు, బలరాం రమణారెడ్డి మాజీ ఎంపీటీసీ పంతు, జంగయ్య శ్రీకాంత్ మార్కెట్ కమిటీ సభ్యులు శ్రీశైలం ఉప సర్పంచ్ అంజన్ రెడ్డి బుచ్చిరెడ్డి భాదర్ కృష్ణా నాయక్ వినోద్ అరవింద్ దేవరశెట్టిమహేష్, నాజర్. ఫరీద్. పంతు .వినోద్ గ్రామస్తులు.తదితరులు పాల్గొన్నారు .



## 15 లక్షల వ్యయంతో నూతనంగా సీసీ రోడ్డు పనుల ప్రారంభం. సబిహా గౌసుద్దీన్,

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17
కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ డ్ బ్లాక్ లో బుధవారం రోజున కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ 15 లక్షల వ్యయంతో నూతనంగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన రోడ్డు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులు మరియు కాంట్రాక్టర్ కు ఆదేశించారు, అనంతరం స్థానికులతో పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో వర్క్ ఇన్స్పెక్టర్ వినాయక్ రావు, అస్లాం బైగ్,షైక్ అజీమ్, మహమ్మద్ రఫీ, ఉస్మాన్ జమీల్, దావూద్, ఇస్మాయిల్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మేలుకో ఆరోగ్యాన్ని కాపాడుకో భూమిని కాపాడు ఆరోగ్యాన్ని సంరక్షించు

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 16:
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో(బి సి ఐ ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం (డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్) ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ నిధి సహకారంతో నవ క్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది బీసీఐ మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడుతూ డబ్ల్యూ హెచ్ ఓ ,జి హెచ్ ఎస్ లో నిషేధిత అత్యంత విషపూరితమైన పురుగుమందులు మనుషుల ఆరోగ్యానికి పర్యావరణానికి అత్యధిక హాని కలిగిస్తాయని, మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో క్యాన్సర్ కారక జన్యుపరమైన హార్మోనుల్ల పైన ప్రభావం కలిగిస్తాయని భావితరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయని రైతులు అర్థం చేసుకొని వాటిని పూర్తిగా మానివేయాలని చెప్పడం జరిగింది. పర్యావరణంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు జలచరాలు మరియు జంతువులకు ముప్పు వాటిల్లుతుందని రైతులకు తెలపడం జరిగింది. అదేవిదంగా పంట అవశేషాలను కాల్చడం వలన గ్రీన్ హౌస్ గ్యాస్ లు(కార్బన్ డై ఆక్సైడ్,కార్బన్ మోనాక్సైడ్ ) గాలిలో కలిసిపోయి వాతావరణ మార్పులు ఏర్పడతాయని ఫలితంగా అధిక వర్షాలు లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని. ఆ ప్రదేశం లోని మేలుచేసే సూక్ష్మ జీవులకి ప్రమాదం ఏర్పడుతుందని కావున పంట అవశేషాలు నేలలో కలియ దున్నడం వలన భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుంది, నేలలో పోషకాలు స్థాయి పెరగడం వల్ల కొంత వరకు భూమిలో రసాయన ఎరువులను తగ్గించుకోవచ్చురైతులు



పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి పెంచుకోవడంతో పాటువాతావరణ మార్పులను అరికట్టవచ్చని తెలుపడం జరిగింది. అనంతరం గ్రామ రైతులతో కలిసి ర్యాలీ చేస్తూ "రైతన్న మేలుకో-ఆరోగ్యాన్ని కాపాడుకో."రసాయనాలు వద్దు- సేంద్రియాలు ముద్దు"అంటూ నినాదాలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసిఐ సిబ్బంది . మోహన్. రాజేందర్. మౌనిక లత మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఏప్రిల్ 16 కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యక్షగాన కళాకారుడు కర్రె నర్సయ్య గత తొమ్మిది రోజుల క్రితం మరణించినారు. అట్టి విషయాన్ని గమనించిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు సోషల్ మీడియా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా దాతల సహాయం కోరగా స్పందించిన దాతలు 20000/-వేల రూపాయల వరకు ఫోన్ పే మరియు గూగుల్ పే ద్వారా ఆర్థిక సహకారం అందించినారు. 20,000/-వేల రూపాయలు మరియు అమ్మ ఫౌండేషన్ వారు 50 కిలోల బియ్యం బుధవారం రోజు మృతుడి కుటుంబానికి వారి కుమారులు కర్రె శ్రీనివాస్, కర్రె శ్రీకాంత్ లకు అందజేసి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మేము ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మరియు సోషల్ మీడియా ద్వారా ఎప్పుడు సహాయం కోరిన స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి మరియు మేము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి, సలహాదారుడు లోకిని శ్రీనివాస్ ,సభ్యులు కెమెరామెన్



గంధం సుమన్, దూలం సురేష్ గౌడ్ ,కర్రె సతీష్ యాదవ్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.ఆమంగల్ మున్సిపాలిటీ మరియు ఆమంగల్ మండలంలో బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ బీసీ కమిషన్ మెంబర్ ఆచారి. ఆమంగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, ఆధ్వర్యంలో బిజెపి క్రియాశీల సభ్యత్వం విషయంపై అలాగే ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి చర్చించడం జరిగింది రేపు రానున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎంపిటిసి ఎన్నికల గురించి మాట్లాడడం జరిగింది. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. బిజెపి పార్టీ నాయకులు నిరంతరం ప్రజలలో ఉండే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ ఇచ్చిన కార్యక్రమములు చేస్తూ ఉంటేనే పార్టీ గుర్తించే రానున్న రోజుల్లో పార్టీకి మంచి పేరు వస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జడ్పిటిసి కండె హరిప్రసాద్, ఆమనగల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు కేకే ఎర్రవోలు శ్రీనివాస్, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ మెంబర్స్ చెక్కల లక్ష్మణ్,



సింగం సీనయ్య, మాజీ.కౌన్సిలర్స్ విజయ్ కృష్ణ, కృష్ణ యాదవ్,కృష్ణ నాయక్, చెన్నకేశవులు, ఝాన్సీ శేఖర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి నియోజకవర్గం బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఎర్రోళ్ళ మహేష్, చెక్కల సాయి, కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్,వెంకటయ్య,నరేందర్ రాథోడ్, నరేష్ నాయక్,శ్రీనివాస్, రాఘవేందర్, భగవాన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఎర్రోళ్ల రమేష్ కి ఘన సన్మానం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఏప్రిల్ 16
ప్రజాసంఘాల నాయకులు సంద్వేల వెంకన్న లీగల్ సెల్ అడ్వైజర్ ఆధ్వర్యంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఎర్రోళ్ల రమేష్ కి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క సన్మానోత్సవం లో బొద్దు ఐలయ్య, రిటైర్డ్ టీచర్ మేకల మొగిలయ్య, తడికమల్ల శేఖర్, మాడిశెట్టి వీరన్న, తాళ్లపల్లి అమరేందర్, రాం రాజేశ్వర్, రొంటాల సుమన్, ఇమ్మడి దయాకర్, తొగరు స్వామి, తిప్పారపు భువనచంద్ర, ఏనుగు అశోక్, దాట్ల ప్రభాకర్, వేల్పుల భాస్కర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజల్ని ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయానికి కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన మహిళలు వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు ముఖ్యంగా నియోజకవర్గంలో మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని. గత పదేళ్ల కాలంలో మంచినీటికి ఎప్పుడు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిందెలతో ఏ విధంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందో. ఇప్పుడు అలాగే ఉందని.. అంతేకాకుండా ప్రభుత్వం మంచినీరు సరఫరా చేయక, తమ బోరులు వేసుకుంటే అవి కూడా తీసుకెళ్లిపోయి అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని... తాము ఎలా బతకాలని విలపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ. ప్రజలకు కనీసం మంచినీళ్లు కూడా అందనీయకుండా వారిపై ఈ విధంగా అక్రమంగా కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సబబుఅని.వారికి మంచినీరు ఇవ్వక.. వారు వేసుకున్న బోర్లను తీసుకెళ్లిపోయి. మీరేమో నీళ్ల ట్యాంకులను బయటకు అమ్ముకుంటారని అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరంపర కొనసాగితే మంచినీటి సరఫరా కార్యాలయం ముందు బుధవారం రోజున పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తుందని.. తక్షణమే ఇటువంటి చర్యలు ఉపసంహరించుకోవాలని. ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.



## కొనుగోలు కేంద్రం ప్రారంభం

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఏప్రిల్ 16 మెదక్ జిల్లా
చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లి గ్రామంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ చేతుల మీదుగా కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ దళారులకు వరి ధాన్యాన్ని విక్రయించద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, ఎమ్మార్వో అబ్దుల్ మన్నన్, జంగారాయి పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ మాజీ సర్పంచ్ యాదవ్ రావు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## రహదారిపై చెత్త వేస్తున్న వారినీ గుర్తించి జరిమానా కట్టిస్తున్న కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17
124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో రోడ్లపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి జి.హెచ్.ఎం.సి అధికారులతో జరిమానా విధించి, ఇంకోసారి చెత్తను రోడ్లపై వేయకూడదని హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం నాడు కార్పొరేటర్ మాట్లాడుతూ చెత్తను వీధుల్లోనూ, కాలువలోనూ, చెరువుల్లోనూ, రోడ్లమీద వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. కొంతమంది ఆటోలలో వచ్చి ఇక్కడ చెత్తను వేస్తున్నట్లు గుర్తించామని అట్టి వారికి కూడా జరిమానా వేసి మందలిస్తామని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు సహకరించి, మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తెలియచేసారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, మోజెస్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం17,ఏప్రిల్,2025

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16,
చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా
చిన్న శంకరంపెట లో పిఎసిఎస్ చైర్మన్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నవరి దాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామన్నారు. దళారులకు వరి ధాన్యాన్ని విక్రయించద్దని సూచించారు.
ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# శ్రీ పోచమ్మ ఆలయ అభివృద్ధికి సహకారం అందించిన దాతలు





యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.16)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలంలోని రాయరావుపేట్ గ్రామంలో గల శ్రీ పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ లు కోరిన వెంటనే స్పందించిన సికింద్రాబాద్ పద్మారావు నగర్ కు చెందిన కడారి రాజేష్,గాజుల రాధిక లు ఆలయంలో గ్రానైట్ వేయడం కోసం తమ సొంత నిధులతో గ్రానైట్ ని ఇప్పించడం జరిగింది.వాటిని వేయడానికి రాయరావు పేట్ గ్రామానికి చెందిన కూకుంట్ల రాజ్యలక్ష్మి రమేష్ లు ముందుకు రావడం పట్ల గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఏప్రిల్ 16
వ్యవసాయ మార్కెట్ కమిటీలో, తుమ్మనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాలు పనితీరును పరిశీలించారు. కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు.
సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా కొనుగోళ్లు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం వచ్చేలా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చే మహిళలకు, ఉపాధి హామీ కూలీలకు 'ఆరోగ్య మహిళ' ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ కనకయ్య, ఎంపిడిఓ సునీత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈఓ సౌమ్య ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.16)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సురకంటి నరసింహరెడ్డి కుమారుడి వివాహం తూంకుంట ఎస్ఎన్ఆర్ వేద కన్వెన్షన్ హాల్లో జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,బిఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,నాయకులు సురకంటి సుధాకర్ రెడ్డి,కొలను నర్సిరెడ్డి,సురకంటి బాల్ రెడ్డి,కృష్ణ రెడ్డి,హరీష్ రెడ్డి,సుబ్బిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ




జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
భువనగిరి మండలంలోని. రామకృష్ణాపురంలో సీఎం రిలీఫ్ ఫండ్. 32000. వేలు.. ఎమ్మెల్యే కొండా అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును. ఇవ్వడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులు. సిలివేరు నర్సింగ్ రావు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. మల్లికార్జున్ రెడ్డి. ఉపాధ్యక్షులు సిలువేరు ప్రవీణ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు సెంటర్ ప్రారంభించిన మాజీ సింగల్ బండ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి బిబి
భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.
మాజీ సింగిల్ విండో చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ ఎడ్ల సత్తిరెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది,లి
ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నరసింహ, మానిటరింగ్ ఆఫీసర్ ఫరీద్ అహ్మద్ ,సీఈవో చారి వ్యవసాయ అధికారి మాధురి ,పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి ,రైతులు ఏనుగు ధర్మారెడ్డి, ఏనుగు పెద్ద లింగారెడ్డి ,బి బాల్ రెడ్డి, ముద్ధం చంద్రయ్య ,సాదినేని ఉపేందర్ ,ఏనుగు చిన్న లింగారెడ్డి, ఏనుగు లింగారెడ్డి, నాయిని అంజయ్య , తుమ్మేటి కొండలు, కుసుమ అంజయ్య ,బెజ్జంకి రవీందర్ రెడ్డి ,పన్నాల హరినాథ్ రెడ్డి ,గాదిరెడ్డి లింగారెడ్డి ఆవుల జంగయ్య, పాలకూర వెంకటయ్య, ఇన్చార్జి జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వ్యాపార సంస్థల్లో ఈడీ సోదాలు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17
హైదరాబాద్:ఏప్రిల్ 16 తెలంగాణలో మరోసారి ఈడీ అధికారుల సోదాలు తీవ్ర కలకలం సృష్టించాయి, సురానా ఇండస్ట్రీతో పాటు సాయి సూర్య డెవలపర్స్ కంపెనీల పై ఈడీ సోదాలు నిర్వహిస్తుంది, సురానా కి అనుబంధంగా సాయి సూర్య డెవలపర్స్ పనిచేస్తుందని సమాచారం.
ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి, సికింద్రాబాద్, జూబ్లీ హిల్స్, మాదాపూర్ ప్రాంతా ల్లో ఈడి అధికారులు సోదాలు చేస్తున్నారు. చెన్నై నుంచి వచ్చిన ప్రత్యేక ఈడి బృందాలు నాలుగు ప్రాంతాల్లో ఈ సోదాలను నిర్వహిస్తున్నాయి.



ఈ దర్యాప్తులో సంస్థల చైర్మన్‌లు, మేనేజింగ్ డైరెక్టర్లు ప్రధానంగా విచారణ ఎదురుకోనున్నా రు.సురానా గ్రూపు చెన్నై లోని ప్రముఖ బ్యాంకు నుం చి వేల కోట్లరూపాయలరుణాలను పొందినట్లు సమాచారం. అయితే, ఆ రుణాలను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టినట్లుగా అధికారులు అనుమానిస్తున్నారు. ఇదివరకే సురానా గ్రూపుపై సీబీఐ కేసు కూడా నమోదు అయింది. ఇక సురానా గ్రూపుకు అనుబంధంగా ఉన్న సాయి సూర్య డెవలపర్స్ సంస్థపై కూడా అనుమానాలు వ్యక్తం కావడంతో, ఈడీసోదాలు అక్కడి కార్యాలయాల్లోను కొనసాగుతున్నాయి. ఈ రెండు సంస్థల మధ్య ఆర్థిక లావాదేవీలు, రుణ వినియోగంపై లోతుగా పరిశీలన జరుపుతోంది ఈడి. ఈ సోదాల నేపథ్యంలో హైదరాబాద్ వ్యాపార వర్గాల్లో కలకలం రేగింది.

# ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిల బిల్లులు వెంటనే విడుదల చేయాలి. డిమాండ్

**- తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి వినతి..**
**- నేడు జరగవలసిన డిగ్రీ పరీక్షలు మళ్లీ బహిష్కరణ...**






జనసముద్రం న్యూస్ ప్రతినిధి:
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో 17-04-2025 రోజు నండి జరగవలసిన పరీక్షలు మళ్లీ బహిష్కరిస్తున్నట్లుఫీజు రియంబర్స్మెంట్ విడుదలయ్యే వరకు పరీక్షలు కొనసాగించలేమని iiతేల్చి చెప్పిన తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ అఫ్లియేటెడ్ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి.
తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి గారికి వినతి.
తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పిజీ కళాశాలలకు గత మూడు సంవత్సరముల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రానందున ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేమిటి అసోసియేషన్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలు కేవలం ప్రభుత్వం చెల్లించే రియంబర్స్మెంట్ మీదనే ఆధారపడి ఉన్నందున, వేరే ఇతర ఫీజులు లేని కారణంగా, గవర్నమెంట్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం వలన యాజమాన్యాలు ఈ మూడు సంవత్సరాల నుండి వివిధ మార్గాల ద్వారా అప్పులు చేసి కళాశాలలు నిర్వహించడం, చేసిన అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి వచ్చింది.
ఈ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి అనేకమార్లు ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ఉపముఖ్యమంత్రికి, మరియుముఖ్యమంత్రిమాపరిస్థితి విన్నవించినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోవడం వలన మేము ఎన్నో ఆందోళనలు చేసినా కూడా ఈ ప్రభుత్వంలో ఎటువంటి కదలిక రాలేదు అని అన్నారు.
స్వయంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి కూడా మా పరిస్థితిని గమనించి సమస్యను పరిష్కరించే దిశగా వారు చేసిన ప్రయత్నాలు కూడా విఫలం అవడం తెలిసిందే అని అన్నారు.
ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పరిస్థితులలో యాజమాన్యాలందరూ కూడా ఆర్థికపరమైన ఇబ్బందులతో వ్యవస్థలను నడపలేనిస్థితిలో భవన యజమానులు సహకరించక తప్పని పరిస్థితిలో రెండు మూడు మరియు ఆరవ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించలేమని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలు నిర్వహించలేమని నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం వారికి మరియు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఆయా యూనివర్సిటీ పరిధిలోని యాజమాన్యాలు సంఘాలు మెమోరాండం ఇవ్వడం జరిగింది.
కావున మా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటీ వారు యాజమాన్యాలపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకుని ప్రభుత్వం వారికి మా పరిస్థితి వివరించి వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు తగిలి చొరవ తీసుకొని బకాయిలు విడుదలఅయిన అనంతర మే పరీక్షనిర్వహించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి గారికి విన్నవించినారు. ఈ సమావేశమునకు హాజరైన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యం సభ్యులు మరియు రాష్ట్ర ప్రైవేట్ అఫిలియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రటరీ యాద రామకృష్ణ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రెసిడెంట్ మారం నాగేందర్ రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్, సెక్రటరీ మైలారిశెట్టి సైదారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమంతు యాదవ్, స్టేట్ ఈసీ మెంబర్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.
తదనంతరం ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీఫైనాన్స్‌సెక్రటరీదరిపల్లి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ
మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్ గారికి, రిజిస్ట్రార్ అలవాల రవి మరియు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఉపేందర్ రెడ్డి గారికి పరీక్షలు నిర్వహించలేమని వినతి పత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ అఫిలియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రెసిడెంట్ మారం నాగేందర్ రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్, సెక్రటరీ మైలారిశెట్టి సైదారావు, భాస్కరరావు, మహేందర్ రెడ్డి, సైదా రావు, జానయ్య యాదవ్, మెండు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "మహనీయుల ఆశయాల స్ఫూర్తితో సమసమాజాన్ని స్థాపించాలి"

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యతను చాటిన భీమ్ యాత్ర







జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
మహనీయుల ఆశయాల స్ఫూర్తితో సమసమాజ స్థాపనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని దళిత బహుజన నాయకులు పిలుపునిచ్చారు.
మహనీయుల జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక షాదీఖానలో సమీక్షా సమావేశం జరిగింది.
ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ సమితి చైర్మన్ ఆవేజ్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, సీనియర్ అడ్వకేట్ ఎం ఏ రహీం, బట్టు రామచంద్రయ్య లు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల ఆశయాలు వారు చేసిన ఉద్యమాలు నేటి యువతకు స్ఫూర్తి కావాలని, మనుస్మృతికి వ్యతిరేఖంగా పోరాటాలు చేయాలని, రాజ్యాంగ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చెయవలసిన అవసరం ఉన్నదని అన్నారు.
విద్యార్థి స్థాయి నుండి మహనీయుల చరిత్రలు పరిచయం చేయాలని ఇందుకోసం పాఠశాలలు, కాలేజీల్లో అవగాహన తరగతులు నిర్వహించాలని అన్నారు.
జిల్లా కేంద్రంలో ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాలు చెప్పుకోదగ్గ విధంగా జరుగుతాయని, ఇంత గొప్పగా జరగడం ఉత్సవ కమిటి యొక్క కృషి మాత్రమే అని అభినందించారు.
భీమ్‌యాత్రలోపాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ఈసందర్భంగా అభినందనలు తెలియజేశారు.
అనంతరం ఉత్సవాలకు సహకరించిన మరియు విజయవంతం అయ్యేందుకు నిరంతరం పనిచేసిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సన్మానం చేశారు. ముగింపు కార్యక్రమానికి సహకరించిన జేరిపోతుల అజయ్ కుమార్
ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, దొనకొండ రాములు, బండారు రవివర్ధన్ బర్రె సుదర్శన్, ఇటుకల దేవేందర్, కర్తాల శ్రీనివాస్, సురుపంగ శివలింగం, మాజీ కౌన్సిలర్ లాయక్ అహ్మద్, నాగరం శంకర్, మజార్, కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, బుగ్గ విజయ కలకుంట్ల రమేష్ కోటి, అందే సాయి బుగ్గ దేవేందర్ పల్లెర్ల యాదగిరి ఆకారపు లక్ష్మీనారాయణ ముత్యాల లింగస్వామి భాస్కర్ నాయక్ దొడ్డి యాదగిరి జైపాల్ చిలువేరు రమేష్ కోట్ల రమేష్ ఇంజ మహేష్ పాశం మహేష్ నాగారం ఉపేందర్ ఆనంద్ విశ్వనాథం శైలజ తారాబాయి పల్లర్ల యాదగిరి మా పల్లె శంకర్ బోనాల నరేందర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు కళాకారుల బృందం పాల్గొన్నారు.

# బయ్యారం మండల టి జేయు (తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్) మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు ఎన్నిక లోకల్ గైడ్ తెలంగాణ ఏప్రిల్ 16



మహబూబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బయ్యారం మండల అధ్యక్షునిగా కొదుమూరి విజయ్ ని మండల ఉపాధ్యక్షుడు గా భూక్యా నరేందర్ ని ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జర్నలిస్టులు అంటేనే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ ప్రతి సమస్యని వెలికి తీస్తూ జర్నలిస్ట లంతా ఐకమత్యంగా ఉండాలని. జిల్లాలో కానీ రాష్ట్రంలో గాని జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు అలాగే ఎటువంటి సమస్యలు ఉన్న ఏక అభిప్రాయంతో తొలగించుకోవాలని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా గోవర్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు దొంతు నరసయ్య, జిల్లా కోశాధికారి చిలకమర్రి గురు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి, మట్ల కిషోర్, జిల్లా సెక్రెటరీ చాపల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశా నైని బొగ్గు బ్లాక్ లో తవ్వకాలు ప్రారంభం

## వర్చువల్ గా ప్రారంభించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు





జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 16: సింగరేణి సంస్థ 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా తెలంగాణ వెలుపల ఒడిస్సా రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిస్సా రాష్ట్రంలో నైని బొగ్గు గని ప్రారంభంతో సింగరేణి సంస్థ తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు, బుధవారం రోజున ప్రజా భవన్ నుంచి ఒడిశా రాష్ట్రం లో సింగరేణి చేపట్టిన నైని బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు,

ఈ సందర్భంగా మాట్లాడుతూ

ఒడిశాలో నైని బొగ్గు గాని ప్రారంభించడం సింగరేణి సంస్థకే కాకుండా యావత్తు రాష్ట్రానికి ఒక ఆనంద కరమైన సందర్భమని, నైని బొగ్గు బ్లాక్ ను2016 సంవత్సరం మే లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించినప్పటికీ వివిధ రకాల అనుమతులు లభించడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సారాధ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడంతో వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నైన నేను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి జి కిషన్ రెడ్డిని కలసి పూర్తి అనుమతులను సాధించామని, ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవ వల్లఏడాదిలోనే బొగ్గు బ్లాకును ప్రారంభించుకోవడం తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి సింగరేణి సంస్థ అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని, నేడు ఒడిశాలో ప్రారంభించిన నైని బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో ఒక తొలి అడుగుగా అభివర్ణించారు. ఇప్పటినుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుందని రాబోయే రోజుల్లో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దు కోన్ ఉందని, నైని బొగ్గు గాని ప్రారంభానికి సహకరించిన తెలంగాణ కు చెందిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి, ఒడిశా రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ , స్థానిక ఎమ్మెల్యే ఆగస్తి బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు తన ధన్యవాదాలు తెలిపారు, అంగూల్ అభివృద్ధికి పూర్తి కృషి, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూ ల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతి హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని ఆ ప్రాంత సర్వతో ముఖా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని, అంగుల్ ప్రాంత ప్రజలఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీకి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించమని, దీనికి సంబంధించిన స్థల సేకరణకుఒడిశా ప్రభుత్వం సహకరించవలసిందిగా, ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తరపున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక, సందర్భమని ఇది సింగరేణిఅభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు, బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బెహరా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, నైని బొగ్గు గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని, అంగుల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు, తమ రాష్ట్రంలో బొగ్గు గనిని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, సింగరేణి సంస్థ సీఎం డి ఎం బలరాంనాయక్‌కితన శుభాకాంక్షలు తెలియజేశారు,

నైని నుంచి బొగ్గు గని ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎం డి ఎన్ బలరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చూపిన ప్రత్యేక చొరవ సహకారం వలన నైని బొగ్గు బ్లాక్ ను ఈరోజు ప్రారంభించుకో గలిగామన్నారు, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపడతామన్నారు, ఈ కార్యక్రమంలో, హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సిఎండి, కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి (ఈ డి, కోల్ మూమెంట్ ఎం సుభాని, నైని నుంచి సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎల్వి సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, సింగరేణి నైని జిఎం టి శ్రీనివాసరావు పాల్గొన్నారు

## భువనగిరి కలెక్టరేట్ లో దిశ సమావేశంలో పాల్గొన్న ఎంపీ చామల విప్ బిర్లా






జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి బిబి భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో దిశ మీటింగ్ కు హాజరైన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి(దిశ) చైర్మన్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డిగారు..దిశ కమిటీ సభ్యులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ:

ఎండాకాలం మొదలవుతుంది కాబట్టి నీటి సమస్య రాకుండా చూడాలని,పలు అభివృద్ధి అంశాలపై కులంకషంగా చర్చించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు అలాగే జిల్లాలో ఉన్నటువంటి ఉపాధి హామీ పని దినాలను పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వానికి విన్నవిస్తాను అని తెలుపడం జరిగింది.

నేషనల్ హైవే అథారిటీ వారికి జిల్లాలో పెండింగ్లో ఉన్న పలు రోడ్డు అండర్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి త్వరగా పూర్తి చేయాలన్నారు

భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు గారి అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి(దిశ) సమావేశంలో దిశ కమిటీ మెంబర్లు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య ,జాయింట్ కలెక్టర్ శ్రీ వీరారెడ్డి, జడ్పీ సీవో మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు..

## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ ప్రోగ్రాం -ప్రాజెక్టు సిడిపిఓ బాలేశ్వరి




వనపర్తి జిల్లా పెబ్బేరు16 ఏప్రిల్( జనసముద్రం): పెబ్బేరు పట్టణ కేంద్రంలో బుధవారం రోజు పోషణ పక్వాడ ప్రోగ్రాం ప్రాజెక్టు లెవెల్ లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పెబ్బేరు ప్రాజెక్టు సీడీపీవో బాలీశ్వరి , ఎసీడీపీఓ ఝాన్సీ, సూపర్వైజర్ లక్ష్మినారాయనమ్మ, ఆసియా,శహీన్,హెల్త్ సూపర్వైజర్ నీలవేణి, అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్ర్యమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు 1000 రోజుల ప్రాముఖ్యత బాలింతలకు 6 నెలలవరకు కేవలం తల్లిపాలు ఇవ్వాలని, ఆ తరువాత అదనపుఆహారంఇవ్వాలి అని, స్థానికంగా అందుబాటులో ఉన్న ఆహారం ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు చిరుధాన్యాలు తృణధాన్యాలు తీసుకోవాలని, తీవ్ర లోపపోషణ లేకుండా సరైన సమయానికి పిల్లలకు ఆహారం ఇవ్వాలని, అవగాహన కల్పించడం.జరిగింది.

## 23న దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ – మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆహ్వానించిన కురుమ సంఘం నాయకులు



జనసముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 17: (కోహెడ ప్రసాదరావు )

సిద్దిపేట జిల్లాకోహెడ మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న గురువారం ఆహ్వానించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. గత రెండు నెలల క్రితం భూమి పూజ నిర్వహించిన అనంతరం ఈనెల 23న, బుధవారం రోజు జరిగే దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం తో పాటు కురుమల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను ఆహ్వానించి నట్లు కోహెడ మండల కురుమ సంఘం నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కోహెడ మండల కురుమ సంఘం అధ్యక్షులు కోనే శేఖర్ కురుమ

కొమురవెల్లి దేవస్థానం ధర్మకర్త చిగిరి కొమురయ్య కురుమ ఉపాధ్యక్షులు చుక్క అశోక్ కురుమ కోశాధికారి మీస కొమురయ్య సహాయ కార్యదర్శి ఈరు రాజయ్య డైరెక్టర్ సుర కుమార్ కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో నివాసం ఉంటున్న వ్యక్తి అదృశ్యం



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.16) జనసముద్రం న్యూస్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమైన సంఘటన జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ నవోదయ కాలనీలో జాటావత్ గోపాల్ (39),తన భార్య జాటావత్ సుగుణ ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు.అయితే గోపాల్ ఈనెల 11 నుంచి కనిపించడం లేదని భార్య ఫిర్యాదు చేసింది.తన భర్త అప్పుడప్పుడు మద్యం సేవించి తనతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోతాడని,రెండు,మూడు రోజుల తర్వాత తిరిగి ఇంటికి వచ్చేవాడని పేర్కొంది.కానీ ఈసారి వెళ్లి ఇన్ని రోజులు గడిచిన తిరిగి రాలేదని,బంధువులు,స్నేహితులను అడిగిన ఆచూకీ లభించలేదని వాపోయింది.

అలాగే కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని,ఎవరికైనా సమాచారం తెలిసినచో మేడిపల్లి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సిఐ గోవిందరెడ్డి తెలిపారు.

## నిరుపేదలకు అభయహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి



జనసముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 17:( కోహెడ ప్రసాదరావు )

సిద్దిపేట జిల్లాకోహెడ మండలం తంగళ్ల పల్లి గ్రామంలో ఇద్దరు నిరుపేదలకు అభయ హస్తం కింద చెక్కులను గురువారం పంపిణీ చేశారు. రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ సంఘం శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో మంజూరైన ఎడబోయిన రాజిరెడ్డి 22500 రూపాయలు, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి కి 45000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బోయిని సంపత్ ముదిరాజ్ అందచేశారు.

ఎడబోయిన రాజిరెడ్డి నడవలేని స్థితిలో ఉండగా గ్రామ నాయకులతో కలిసి గ్రామ అధ్యక్షులు బోయిని సంపత్ ముదిరాజ్ వారి ఇంటికి వెళ్లి చెక్కు అందజేశారు.

ఈ కార్యక్రమం లో కొమురవెల్లి మల్లన్న దేవస్థానం ధర్మకర్త చిగిరి కొమురయ్య,మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కో. ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, రాజిరెడ్డి కుమారుడు ప్రహ్లాద రెడ్డి పాల్గొన్నారు

## రైల్వే అండర్ పాస్ వద్ద స్పీడ్ బ్రేకర్లు వేసిన పురపాలక సంఘం వారికి సిపిఐ ఆధ్వర్యంలో అభినందనలు





యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.16)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ రైల్వే అండర్ పాస్ దగ్గర ప్రమాదాలు నివారించాలని ఇందుకోసం స్పీడ్ బ్రేకర్లు వేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పురపాలక సంఘం కమిషనర్ రామలింగంకి గత నెల మార్చి 22 వ తేదీన మెమోరాండంతో పాటు ఆందోళన నిర్వహించారు.ఈ ఆందోళన ఫలితంగా కిసాన్ నగర్ రైల్వే అండర్ పాస్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు.స్పీడ్ బ్రేకర్లు వేయడంతో ప్రమాదాలు జరగటం లేదు ప్రమాదాల నివారణ కోసం స్పీడ్ బ్రేకర్లు వేయించిన పురపాలక సంఘం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్,సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్,నాయకులు దాసరి లక్ష్మయ్య,బద్దం వెంకట్ రెడ్డి,వర్రె సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.16) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం నెమరగోముల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నామాల సుఖేష్ గౌడ్,ఆముదాల మణిదీప్ గౌడ్ ల కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిచెలిమె మల్లేష్,సీనియర్ నాయకులు సంకూరి కృష్ణ,కొరిమీళ్ళ చిన్న గోపాల్ రెడ్డి,ఆలేటి నర్సింగ్ రావు,ఆముదాల చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం తక్కువ ధరలకు దళారులకు అమ్మి మోసపోవద్దు –ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.16)జనసముద్రం న్యూస్:

మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి,దిలావర్పూర్, కాటేపల్లి, కొండాపూర్,కదిరి గూడెం గ్రామాలలోని ఐ కె పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తూ రైతులు దాన్యము అమ్మిన వెంటనే రైతుల ఖాతాలో పడే విధంగా చర్యలు తీసుకొంటుంది.ఎవ్వరు కూడా దళారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని,అందరు కూడా ఐకేపీ సెంటర్స్ లోనే ధాన్యమును అమ్మాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఏ ఎం సి వైస్ చైర్మన్ మదార్ గౌడ్,మోటకొండూరు ఎంపీడీఓ ఇందిర,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లేంల సంజీవరెడ్డి,కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ,ఏపీఎం సత్యనారాయణ,ఆర్ ఐ రామారావు,మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత,సీసీలు మల్లేష్,సంతోష,ఏఈవో లు,ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు,వివోఏలు ఐకెపి కొనుగోలు కేంద్రాల కమిటీ మెంబర్స్ రైతులు పాల్గొన్నారు.

## నవాబ్ పేట గ్రామం లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





జనసముద్రం న్యూస్ కరీంనగర్//చిగురు మామిడి//ఏప్రిల్ 16

బుధవారం రోజు నవాబుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది ... ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్ , పి ఎ సి ఎస్ డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి , మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్ , యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఠాగూర్ రానా ప్రతాప్ సింగ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతాల మైపాల్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ , మాజీ వార్డు నెంబర్ సభ్యులు మాడ శ్రీనివాస్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు పిల్లి కొమురయ్య, గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి కాసిం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టల కొమురయ్య,నాలాపురం మల్లేశం, బోయిని వంశీకృష్ణ, ఠాగూర్ దిలీప్ సింగ్, బోయిని ప్రశాంత్, ఏడెల్లి సమ్మయ్య, తొట్ల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు..

## ఘట్కేసర్ సిహెచ్సి ఆసుపత్రిలో టెలి మెడిసిన్ సర్వీస్




మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.16)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిలో టెలి మెడిసిన్ సేవలు అందుబాటులో ఉన్నట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ రఘునాథ స్వామి తెలిపారు.సిహెచ్సి ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రికి అనుసంధానం చేశామని,తీవ్రమైన ఇబ్బంది పరిస్థితుల్లో ఉన్నప్పుడు రోగులను డైరెక్ట్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడించి సేవలు అందిస్తున్నట్లు వివరించారు.

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం17,ఏప్రిల్,2025

## నియోజకవర్గంలో అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయండి...

## టెక్నికల్ సమస్యకు పరిష్కారం చూపి రైతులకు రుణమాఫీ జరుగుతుంది.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16

మహబూబాబాద్ జిల్లాలో నియోజకవర్గంలో 2లక్షల లోపు ఉన్న రైతులకు సాంకేతిక సమస్య వల్ల రుణమాఫీ కాలేదు అని రైతులు ఎమ్మెల్యే డా "భూక్య మురళి నాయక్ దృష్టికి తీసుకురాగా దానికి స్పందించిన ఎమ్మెల్యే డా"మురళినాయక్ మహబూబాబాద్ నియోజకవర్గంలోని రెండు లక్షల లోపు ఉన్న రైతులకు ఎవరెవరికి రుణమాఫీ కాలేదో ఆ రైతుల యొక్క జాబితాను అధికారుల నుండి సేకరించి నేడు సచివాలయంలో ప్రభుత్వ అగ్రికల్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు ని కలిసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"మురళీ నాయక్.



టెక్నికల్ సమస్యల వల్ల తమ నియోజక వర్గంలో 2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ జరగలేదని కొన్ని బ్యాంకులు కెనరా బ్యాంక్ , సిండికేట్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్,యూనియన్‌బ్యాంక్,ఎస్బిఐబ్యాంకులలోసాంకేతిక సమస్య కారణంగా దాదాపు 10వేల మంది రైతులకు 2 లక్షల లోపు ఉండి కూడా రుణమాఫి జరగలేదన్నారు.

అంతేకాకుండా అధికారులనుండి సేకరించిన రుణమాఫీ కానీ రైతుల జాబితా ను ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ ప్రభుత్వ సెక్రటరీ రఘునందన్ కి ఇవ్వడం జరిగింది.దీనికి సానుకూలంగా స్పందించిన సెక్రెటరీ రఘునందన్ రావు గారు ఈ నెల 21తేదీన జరగనున్న బ్యాంకర్ల మీటింగ్ లో మహబూబాబాద్ నియోజక వర్గనికి సంబంధించిన రైతులకు సమస్యను బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరలోనే రైతుల అందరికి రుణ మాఫీ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే డా " భూక్య మురళి నాయక్ తెలిపారు.

## మహాలక్ష్మి ట్రేడర్స్ లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి, సొత్తు స్వాదినం.

### వివరాలు వెల్లడించిన డిఎస్పీ తిరుపతి రావు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో తేదీ. 8.4.2025 అర్ధ రాత్రి సమయంలో కేసముద్రం మెయిన్ రోడ్ లోని ఏ.మార్ట్ పక్కన గల మహాలక్ష్మి ట్రేడర్స్ కంపెనీలో దొంగతనం జరగగా అట్టి విషయంలో ఈరోజు ఉదయం బోడ మంచ్య తండ సమీపంలో వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో దొంగతనం చేసిన నేరస్తుడు అగు గుగులోతు నవీన్ తండ్రి పేరు నాందేవ్, 22 సంవత్సరాలు వయసు ఎస్టి లంబాడా గ్రామం రతిరాం తండ, నెల్లికుదుర్ మండలం అను వ్యక్తిని పట్టుకొని సదరు దొంగ నుండి రూపాయలు ఐదు లక్షల కు పైగా నగదు మరియు కొత్త పల్సర్ బైక్, రెండు బంగారం రింగులు, ఒక వెండి బ్రాస్లెట్, ఒక మొబైల్ ఫోను స్వాధీనపరచుకొని అట్టి దొంగను ఈరోజు రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.

ఇట్టి దొంగతనం విషయంలో ప్రతిభ కనబరిచినటువంటి మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు ని, రూరల్ సీఐ సర్వయ ని, సిసిఎస్ సిఐ హతిరం ని, సిసిఎస్ ఎస్ఐ తహేర్ బాబా, కేసముద్రం ఎస్ఐ మురళీ ధర్ , కరుణాకర్ ఎస్ఐ , రాం చందర్, మరియు కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పి సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ అభినందించడం జరిగింది.

## రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేయవద్దు

జనసముద్రం న్యూస్ భీమారం ఏప్రిల్ 16 :

భీమారం మండలంలోని మద్ది కల్ గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలపై వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో రైతులకు నకిలీ పత్తి విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, భీమారం వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ రైతులు హ్ టీ, రకం పత్తి విత్తనాలను గుర్తుతెలియని వ్యక్తుల వద్ద కొనుగోలు చేయవద్దని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసినసంబంధించిన లకుసంబంధించినరసీదులనుతీసుకోవాలని, పంటకాలం అయిపోయేంతవరకు రసీదులను భద్రపరచుకోవాలని, ఎవరైనా గ్రామాల్లో నకిలీ విత్తనాలు అమ్మడానికి వచ్చిన వ్యక్తుల ల యొక్క వివరాలను వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని, వారి




వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు,

ఈ కార్యక్రమంలో భీమారం ఎస్సై కే శ్వేత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి, ఏఈఓ అరుణ్ కుమార్ పాల్గొన్నారు

## రాజీవ్ వికాస కేంద్రం అర్హులైన ఇండ్లు పథకాన్ని

## జర్నలిస్టులకు అవకాశం కల్పించాలి





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి బిబి

జర్నలిస్టుల సమస్యలపై ఈరోజు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ ఎం హనుమంతరావు కు టీయూడబ్ల్యూజే (ఐజే జియు) పక్షాన వినతి పత్రాలు అందజేయడం జరిగింది. అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలలో అవకాశం కల్పిస్తామని, జిల్లాలోని ఇళ్లస్థలాల పట్టాలు వున్న జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు పై హామీ ఇచ్చారు. బీబీనగర్ ఎయిమ్స్ లో జర్నలిస్టుల వెల్నెస్ సెంటర్ ఏర్పాటు, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల కుటుంబాలకు ఓపి సేవలలో ప్రాధాన్యత ఇవ్వాలని ఎయిమ్స్ అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు..

కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం, సీనియర్ జర్నలిస్టులు,యూనియన్ నాయకులు జీవి శ్రీనివాస్, కె సోమయ్య, జి హరిబాబు, కె మల్లేశం,పి ఆనంద్, పాశం నవీన్, ఎం డి జమాల్, మహేష్, ఉదయ్ రెడ్డి, దిలీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై ఈ డి చార్జిషీట్ దాఖలు చేయడాన్ని ఖండిస్తున్నాం:-వి హనుమంతరావు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

బిజెపికి కాంగ్రెస్ అంటే భయం పట్టుకుందని దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను బిజెపి జీర్ణించుకోలేకనే సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై దర్యాప్తు సంస్థలతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు నేషనల్ హెరాల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై ఈ డి చార్జిషీట్ దాఖలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు మనీ నే లేని కేసులో మనీ లాండరింగ్ జరిగిందని ఆరోపించడం అత్యంత దారుణం అన్నారు ప్రతిపక్ష నేతలపై కుట్రపూరిత రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో బిజెపికి భంగపాటు తప్పదని హెచ్చరించారు దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీనిచూడాలనిప్రజలుకోరుకుంటున్నార నిమోడీప్రభుత్వంఎన్ని అక్రమ కేసులు బనాయించిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ లకు దేశ ప్రజలు అండగా ఉంటారని మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి







హనుమంతరావు ఆశ భావం వ్యక్తం చేశారు పిసిసి డెలికేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ సోనియా గాంధీ గారి మీద రాహుల్ గాంధీ గారి మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఈడి పేరుతో అధికార దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ చర్యలుతీవ్రంగాఖండించారు.

కార్యక్రమంలోలిరాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు, బేవర్స్ కమిటీ చైర్మన్ మస్యశాఖ చైర్మన్ మెట్టు సాయి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సభ్యురాలు పిజెఆర్ కూతురు విజయరెడ్డి పీసీసీ డెలి గెట్ తంగలపెల్లీ రవికుమార్ గారు పిసిసి కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ పచ్చల జగన్ ఎడమ ప్రవీణ్ (న్యాయవాది ) కాంగ్రెస్ నాయకులు కూ ర శివకుమార్ ఇతర కాంగ్రెస్‌నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరుకుల రామకృష్ణార ఘనంగా సన్మానం..







**- అయ్యప్ప దేవాలయంలో పేదవారికి బట్టలు పంపిణీ..**
**- మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ కి 50 కుర్చీలు ఐదు బీరువాలు అందజేత..**

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి బిబి

వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుల గుడ్ విల్ విజిట్ సందర్భంగా వి ఎన్ ఎరుకుల రామకృష్ణ అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులచే అనంతరం గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ నందు సుమారుగా లక్ష రూపాయలతో 50 కుర్చీలు, 5 బీరువాలు స్కూల్ ప్రిన్సిపాల స్వప్న గారికి అందజేయడం జరిగింది, మరియు అయ్యప్ప ఆలయ ముఖ ద్వారం వద్ద వెల్కం బోర్డును ప్రారంభించారు మరియు అయ్యప్ప దేవాలయంలో పేదవారికి వస్త్రాల పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ భువనగిరి అధ్యక్షులు బెజ్జాల మహేష్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు, జోన్ చైర్మన్ ఆకుల రమేష్, రీజనల్ చైర్మన్ తాటిపల్లి రవీందర్, రీజన్ సెక్రెటరీ గార్లపాటి నాగరాజు, రీసన్ ఎక్స్టెన్షన్ చైర్మన్ చిన్న సాయి, ప్రోగ్రాం చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, మరియు పూర్వ వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల ఋషికేష్, పసునూరి మనోహర్, మార్త వెంకటేశం, నూనె వెంకటేశ్వర్లు, చందా మహేందర్, బొలిశెట్టి లక్ష్మీ నరసయ్య, మంచి కంటి రవికుమార్, చీకటిమల్ల రాములు, మరియు వాస నర్సింగ్ రావు, కుడిత్యాల నవీన్ కుమార్, బిజ్జాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల తల్లిదండ్రులారా మీ అందరికీ నమస్కారములు



వనపర్తి జిల్లా ఏప్రిల్ 16జనసముద్రం: పిల్లల పరీక్షలు అయిపోయాయి. ఏప్రిల్ 24 నుండి వేసవి సెలవులు ప్రారంభమవుతున్నాయి. ఇన్నాళ్లు మీరు మీ పనులపై వెళ్లినా...

పాఠశాలలో ఉపాధ్యాయులు మీ పిల్లల సంరక్షణ బాధ్యతను చూసుకున్నారు. ఇక వేసవి సెలవుల్లో మీ పిల్లలు ఇండ్ల వద్ద ఉంటారు. వీరిపై ఒక నిఘా వేసి ఉంచండి. మీ పిల్లలే కదా అని నిర్లక్ష్యంతో ఉండకండి. ముఖ్యంగా మీ పిల్లల చేతికి సెల్ఫోన్ లను. ఇవ్వకండి. పిల్లలు ఆన్లైన్ గేమ్స్ ను ఆడేందుకు అలవాటు పడతారు. సెల్ ఫోన్లో ఇతర విషయాలపై దృష్టి కేంద్రీకరించి చెడిపోయే ప్రమాదం ఉంది.

ఎండల తీవ్రత: మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే వేసవికాలం కావడంతో ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. వడదెబ్బ కారణంగా పిల్లలు అనారోగ్యంపాలయ్యే అవకాశం ఉంది. పిల్లలు ఇంటిపట్టునే ఉండే విధంగా వారు చదువుకునే విధంగా పరిస్థితులు కల్పించగలరు. ఇంటి వద్ద ఆడుకునే ఆటలను ఆడుకునేందుకు అవకాశం ఇవ్వగలరు. చదువుకునే అవకాశం వేసవి శిక్షణ: ప్రతిరోజు రాత పని చేసుకునే విధంగా పిల్లలను ప్రోత్సహించగలరు. పిల్లల అభిరుచుల మేరకు వేసవి శిక్షణ శిబిరాల్లో చేర్పించగలరు. చిత్రకళ నృత్యం స్పోకెన్ ఇంగ్లీష్ వాద్య సంగీతంతో పాటు ఆటల్లో కూడా శిక్షణ ఇప్పించండి. వృత్తివిద్య సంబంధమైన అంశాల్లో పిల్లలను చేర్పించి నేర్చుకునే విధంగా చూడగలరు. దీనివల్ల వేసవి సెలవుల్లో విద్యార్థులు ఏదో ఒక అంశంపై పట్టు సాధించే అవకాశం ఏర్పడుతుంది.

**హెచ్చరిక: విద్యార్థుల తల్లిదండ్రులారా!**

మీ పిల్లలే మీకు అపూర్వ సంపద: ప్రస్తుతం పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా పరిస్థితులు ఏమంత బాగా లేవు. మీరు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న మీ పిల్లలు చెడు వ్యసనాలకు బానిసలుగా మారే అవకాశం ఉంది. మీ పిల్లల గురించి మీరు కొంత శ్రద్ధ తీసుకొని ఇతరుల ద్వారా సమాచారం తెలుసుకుంటూ జాగ్రత్తగా ఉండడం మంచిది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదు. వేసవి సెలవుల్లో స్నేహితులతో కలిసి సమీపంలో ఉన్న చెరువులు కుంటలు ఇతర అవసరాల కోసం తవ్విన క్వారీ గుంతల్లో ఈత కోసం వెళ్లి ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్న సందర్భాలు చూస్తున్నాం. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం బైకులు కార్లను పిల్లల చేతికి ఇవ్వకండి.మీ పిల్లల్ని జాగ్రత్తగా వేసవి సెలవుల్లో కాపాడుకోవడం తల్లిదండ్రులుగా మీ బాధ్యత. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు మళ్లీ పునః ప్రారంభమవుతాయి. పాఠశాలలు తెరిచే వరకు మీ పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడుకోండి.

విన్నపం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్, డిజిటల్ బోధన, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి అధునాతన సౌకర్యాలను కల్పించింది. అనుభవజ్ఞులైన విద్యావంతులైన ఉపాధ్యాయులను మీరు మీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఒకసారి తెలుసుకోండి. ప్రభుత్వ ఉపాధ్యాయులతో చర్చించండి. మీ పిల్లల చదువుకు భరోసా ఇవ్వడానికి ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారు. ఉత్తమమైన గుణాత్మకమైన మానవీయ విలువలతో కూడిన విద్యను అందించేది ప్రభుత్వ పాఠశాలలేననిగుర్తించండి.ఎంతమందిమహనీయుల నుఅందించిన ఊరిబడిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది. పాఠశాల ప్రారంభమైన తర్వాత మళ్లీ కలుద్దాం

## అభివృద్ధి పనులపై కాలనీవాసులతో పాదయాత్ర చేసిన కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17 కూకట్పల్లి పరిధిలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అల్లాపూర్ సొసైటీ కాలనీలోని మూడవ లైన్లో నెలకొన్న డ్రైనేజ్ సమస్య అలానే కాలనీ లో పలు సమస్యలు మరియు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అల్లాపూర్ సొసైటీ కాలనీలోని మూడవ లైన్లో నెలకొన్న డ్రైనేజ్ సమస్య వల్ల నిత్యం ఇబ్బందిగా ఉన్నదని కాలనీ వారి విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించి అధికారులను పిలిచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పడం జరిగింది, అలానే వీధి దీపాల సమస్యను కూడా వెంటనే సరిచేయాలని అలానే, కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు మరియు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై అన్ని డిపార్ట్మెంట్ వారిని సమన్వయ పరచి, ప్రతి సమస్యను వివరించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని చెప్పడం జరిగింది, అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా



పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది, అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి ఏఈ ప్రియాంక, సూపర్వైజర్ నరేంద్ర, జి హెచ్ ఎమ్ సి ఎలక్ట్రికల్ లైన్ మెన్ సుధాకర్ మరియు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.16) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, చిన్నరావులపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విదంగా మన తెలంగాణ రాష్ట్రంలో వరి పంట ఎక్కువ దిగుబడి అవుతుందని అన్నారు.మన ప్రభుత్వం వడ్లు త్వరగా కొనుగోలు చేస్తుందని కొన్న వెంటనే 3రోజుల్లోనే రైతుల కాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు చేయడానికి రెండు నెలలు సమయం పట్టేదని,కేసీఆర్ వరి వేస్తే ఉరే అన్నారని గుర్తు చేసారు.మన కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు కూడా 500 రూపాయల బోనస్ ఇస్తుందని అన్నారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ,హాస్టల్లలో సన్నం బియ్యంతో అన్నం పెడుతున్నారని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెల్ల రేషన్ కార్డు ధారులకు సన్నం



బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవ్ సింగ్,పిఎసిఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్



రెడ్డి,బానోత్ మధు నాయక్,మాజీ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గోరుకంటి బాలచందర్,మాజీ ఎంపిటిసి గూడూరు మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు బెజ్జం శ్రీనివాస్,బక్కన్నగారి బాలమణి దేవదాస్,భువనగిరి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, నాయకులు రామసాని నివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి షాక్,బిఆర్ఎస్ పార్టీలో చేరిక



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 16: డిండి : గులాబీ జెండా ఎగిరి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్లో నిర్వహించే పార్టీ రజతోత్స వేడుకల భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల సన్నాహక సమావేశాన్ని బుధవారం నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు.




ఈ సందర్భంగా సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన నల్లగొండ జిల్లా చందంపేట మండలం కంబాలపల్లి మాజీ ఎంపీటీసీ తో పాటు పలువురు,డిండిమండలంఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోమాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి పార్టీకండు వాకప్పి ఆహ్వానించారు.



ఈ సమావేశానికి డిండి మండలానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజనేని వెంకటేశ్వరరావు,డిండి పట్టణ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీను,పార్టీ సీనియర్ నాయకులు పున్న లింగమయ్య,పీర్మహమ్మద్,బిఆర్ఎస్వీమండలాధ్యక్ష ుడు గుర్రం సురేష్,పట్టణ పార్టీ యూత్ అధ్యక్షులు ఎండి రషీద్,బొగ్గులదోన మాజీ సర్పంచ్ తండు కవిత చంద్రయ్య,రాములు,పార్టీ సోషల్ మీడియా మండలసెక్రెటరీఎండి బాసిద్,పుష్పాక రామస్వామి, మండలానికి చెందిన తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram